తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి : 02 సంచిక 355 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి బుధవారం 11-06-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# మంత్రుల శాఖల్లో భారీ మార్పులు

## పలువురి పోర్ట్‌ఫోలియోలు మారే అవకాశం!

- ఢిల్లీలో రెండో రోజూ సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు
- రాహుల్, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో భేటీ - సునీల్ కనుగోలుతోనూ సుదీర్ఘంగా సమావేశం
- అధిష్ఠానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి ఉత్తమ్ - ఎస్సీ వర్గీకరణ, కులగణనపై రాష్ట్రంలో రెండు
- బహిరంగ సభలు నిర్వహించాలని టీపీసీసీ నిర్ణయం - రాహుల్‌గాంధీ, ఖర్గేను ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 10:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రుల శాఖల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపుతోపాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలనూ మార్చే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలో ఇదే అంశంపై అధిష్ఠానం పెద్దలతో విస్తృత చర్చలు జరుపుతున్నారు. సోమవారం ఢిల్లీకి వచ్చిన రేవంత్.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో గంటకు పైగా చర్చించారు. తిరిగి మంగళవారం పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో రెండున్నర గంటలపాటు భేటీ అయ్యారు. ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా మంత్రుల శాఖల మార్పు పైనే చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సీఎం రేవంత్‌తో కలిపి మంత్రివర్గంలో ఇప్పటికే 12 మంది ఉండగా, కొత్తగా మరో ముగ్గురికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. దీంతో కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయించాలనే అంశంపై నిర్ణయించేందుకుగాను.. ప్రస్తుత ఎవరెవరివద్ద ఏయే మంత్రిత్వ శాఖలు ఉన్నాయనే దానిపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులెవరు? వారి పనితీరు ఎలా ఉంది? అనే విషయాలపై రేవంత్‌రెడ్డిని రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్థిక, నీటిపారుదల, రెవెన్యూ తదితర ప్రధాన శాఖల పనితీరు ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ ఇప్పటికే మంత్రులందరి పనితీరుపై అధిష్ఠానానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. కాగా, ఇటీవల జరిగిన విస్తరణలో మంత్రివర్గంలో చోటు దక్కుతుందని ఆశించి, నిరాశ చెందిన వారి గురించీ అధిష్ఠానంతో రేవంత్ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీంతోపాటు ఇటీవల ప్రకటించిన పీసీసీ పదవులు, పెండింగ్‌లో ఉన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండురోజులుగా ఢిల్లీలోనే ఉండి.. అధిష్ఠానం పెద్దలతో వరుసగా సమావేశం కాగా, మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుటాహుటిన హస్తినకు వచ్చారు. దీంతో ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు భారీగానే ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ



జరుగుతోంది. మరోవైపు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై రెండు బహిరంగ సభలు నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. ఈ సభలకు హాజరు కావాల్సిందిగా రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలను రేవంత్‌రెడ్డి కోరగా.. వారిద్దరూ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. అలాగే, 11 ఏళ్ల నరేంద్రమోదీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ సూచించినట్టు సమాచారం. కాగా, ఇందిరా భవన్‌లో అధిష్ఠానం పెద్దలతో సమావేశం ముగిసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా తన అధికారిక నివాసానికి చేరుకున్నారు. అనంతరం సాయంత్రం సునీల్ కనుగోలుతో రేవంత్ సుదీర్ఘంగా సమావేశమైనట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ పనితీరు తదితర అంశాలపై వీరి మధ్య కీలక చర్చ జరిగినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పులు అన్నీ ఈ వారంలోనే జరిగే అవకాశం ఉందంటున్నారు.

### త్వరలోనే మంత్రులకు శాఖల కేటాయింపు: వివేక్

త్వరలోనే రాష్ట్ర మంత్రులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని కొత్తగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. తనయుడు, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణతో కలిసి మంగళవారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. తనకు క్యాబినెట్‌లో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇందిరా భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చేతిలోనే మంత్రులకు శాఖల కేటాయింపు ఉంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించారని, శాఖల కేటాయింపులోనూ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు విషయమై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో సీఎం చర్చిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్టానం తనకు సూచించిందని చెప్పారు.

## అఖిల పక్ష ఎంపీల ప్రతినిధి బృందంతో మోదీ



న్యూఢిల్లీ: పాకిస్థాన్ ప్రమేయమున్న ఉగ్రవాదంపై భారత్ వైఖరిని వివరించేందుకు ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రపంచ రాజధానుల్లో పర్యటించి వచ్చిన అఖిలపక్ష ప్రతినిధుల బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు సమావేశమయ్యారు. తమ పర్యటనల వివరాలను ఎంపీలతా ప్రధానితో పంచుకున్నారు. 50 మందికి పైగా ప్రతినిధులతో ఏడు బృందాలు ప్రపంచదేశాల్లో పాక్ వైఖరిని ఎండగడుతూ, ఉగ్రవాదంపై పోరులో భారత వాణిని బలంగా వినిపించడంపై కేంద్ర ఇప్పటికే అభినందనలు తెలియజేసింది. 33 దేశాల రాజధానులు, యూరోపియన్ యూనియన్‌లో పర్యటించిన ప్రతినిధుల బృందాల్లో మాజీ పార్లమెంటెరియన్లు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. విదేశీ పర్యటనలు ముగించుకుని వచ్చిన ప్రతినిధుల బృందం ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌ను కలుసుకుంది. పాకిస్థాన్ స్పాన్సర్డ్ టెర్రరిజంపై భారత వైఖరిని బలంగా వినిపించిన సభ్యుల కృషి జైశంకర్ అభినందించారు. నాలుగు ప్రతినిధుల బృందాలకు ఎన్డీయే ఎంపీలు సారథ్యం వహించగా, వీరిలో బీజేపీకి చెందిన 2, జేడీయూ, శివసేనకు చెందిన చెరో ప్రతినిధి బృందం ఉంది. తక్కిన మూడు ప్రతినిధి బృందాలకు విపక్ష ఎంపీలు సారథ్యం వహిచారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ (ఎస్పీ)లు ఒక్కో ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించాయి. బీజేపీ నేతలు రవిశంకర్ ప్రసాద్, బైజంయత్ పాండ, కాంగ్రెస్ నేత శశిథరూర్, జేడీయూ నేత సంజయ్ ఝా, శివసేన నేత శ్రీకాంత్ షిండే, డీఎంకే నేత కనిమొళి, ఎన్సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సులే సారథ్యంలో ఈ ప్రతినిధుల బృందాలు విదేశాల్లో పర్యటించాయి. టెర్రరిజంపై పోరులో అంతా ఏకతాటిపై ఉన్నామనే జాతీయ ఐక్యతా సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష ప్రతినిధుల బృందాలను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ వంటి నేతలు అధికార కూటమి సభ్యులతో కలిసి ప్రపంచ దేశాల్లో తమ వాణిని బలంగా వినిపించారు. మాజీ పార్లమెంటేరియన్లలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి వారు సైతం ఉగ్రవాదంపై పోరులో భారతదేశ ఐక్యతా సందేశాన్ని చాటారు.

## కర్ణాటకలో మళ్లీ కులగణన..

బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్టు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం తమను ఆదేశించినట్టు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. అధిష్ఠానం సూచనలు మేరకు కర్ణాటకలో కులగణన తిరిగి



చేపట్టనున్నట్టు ఈ సందర్భంగా డీకే శివకుమార్ ప్రకటించారు. కులగణనకు సంబంధించి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను క్రోడీకరించాలని అధిష్ఠానం.. సీఎంకు, తనకు చెప్పినట్టు ఆయన తెలిపారు. ఇంతకుముందు కులగణనలో తమను పరిగణనలోకి తీసుకోలేదని ఎవరైతే భావిస్తున్నారో వారికి మరో అవకాశం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం దీనిపై చర్చించి, ఒక ప్లాన్‌తో ముందుకు వస్తుందని, అందరికీ న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం గత ఏప్రిల్‌లో కులగణన సర్వే రిపోర్టును సమర్పించగా.. ఇందులో తప్పుడు లెక్కలు ఉన్నాయంటూ లింగాయత్, వొక్కలింగ కమ్యూనిటీలు ఆరోపించాయి. ఆసక్తికరంగా కేంద్రప్రభుత్వం సైతం జనగణనతోపాటు కులగణన నిర్వహిస్తామని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించింది. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం మరోసారి కులగణన చేపట్టనున్నట్టు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య హయాంలోనే 2015లో కులగణన జరిగింది.

## హైపర్ సోనిక్ మిసైల్స్‌తో ప్రమాదం

### ఇస్రో మాజీ చీఫ్ కీలక కామెంట్స్



న్యూఢిల్లీ : ఆధునిక యుద్ధ తంత్రంలో గగనతల, సైబర్ దాడులకు వ్యూహాత్మక ప్రాధాన్యం పెరిగింది. ఈ నేపథ్యంలో ఇస్రో మాజీ చీఫ్ ఎస్.సోమనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైపర్ సోనిక్ క్షిపణులతో దేశ భద్రతకు ముప్పు పొంచి ఉందన్నారు. భూతల రక్షణ వ్యవస్థలతో వీటిని అడ్డుకోవడం కష్టమని అన్నారు. ఈ క్షిపణులపై నిఘా పెట్టి ముందస్తు హెచ్చరికలు జారీ చేసేందుకు వందల కొద్దీ ఉపగ్రహాలు అవసరమని స్పష్టం చేశారు. 'దేశ భద్రతలో అంతరిక్ష రంగం పాత్ర ఎంతటిదో ఇప్పుడు స్పష్టంగా తెలిసిపోయింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, భారత్-పాక్ ఘర్షణలు అంతరిక్ష పరిశోధనా రంగం ప్రాముఖ్యతను తేటతెల్లం చేశాయి. భవిష్యత్తులో 50 శాతం అంతరిక్ష రంగ ఉత్పత్తులు రక్షణ రంగానికి చెందినవే అవుతాయి. ఇకపై యుద్ధాలు అంటే శత్రు దేశాలను ఆక్రమించుకోవడం కాదు.. శత్రు దేశాల్లో సమస్యలు సృష్టించడమే లక్ష్యంగా దాడులు చేయడం. ఇలాంటి యుద్ధాల్లో శాటిలైట్‌లు సైన్యానికి కీలకమైన కమ్యూనికేషన్ వ్యవస్థను అందిస్తాయి. శత్రువుల కదలికలపై నిఘా పెట్టేందుకు కీలకంగా మారతాయి' 'హైపర్ సోనిక్ మిసైల్స్‌ను భూతల రక్షణ వ్యవస్థలు అంత సులభంగా అడ్డుకోలేవు. కాబట్టి, వీటిపై నిఘా పెట్టే శాటిలైట్‌ల వ్యవస్థ అవసరం పెరిగింది. ఈ దిశగా ముందస్తు హెచ్చరికలు జారీ చేసేలా 500 శాటిలైట్‌లతో ఓ వ్యవస్థ ఏర్పాటుకు అమెరికా రెడీ అవుతోంది. భారత్ కూడా ఇలాంటి వ్యవస్థపై దృష్టి పెట్టాలి. ఇందుకు వందల కొద్దీ ఉపగ్రహాలు అవసరం. ఈ శాటిలైట్‌లకు విజిబుల్ ఇమేజింగ్ సామర్థ్యంతోపాటు నైట్ విజన్, థర్మల్, రాడార్, మల్టీ స్పెక్ట్రల్, హైపర్ స్పెక్ట్రల్ సెన్సార్లు ఉండాలి. ఈ సమాచారాన్ని విశ్లేషించి, ఫలితాలను భద్రతాదళాలకు చేరవేసేందుకు ఏఐ ఆధారిత ఎనలిటిక్స్ వ్యవస్థ ఉండాలి. శాటిలైట్‌లను కాపాడుకునే సామర్థ్యం కూడా ఉండాలి' అని అన్నారు.

## కాళేశ్వరాన్ని ఎప్పుడు ఆమోదించారు

- మంత్రివర్గ ఉపసంఘం ఎప్పుడు ఏర్పాటైంది?
- సబ్ కమిటీకి, బ్యారేజీలకు సంబంధం ఉందా? - మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించనున్న కమిషన్



**హైదరాబాద్, జూన్ 10:** కాళేశ్వరం బ్యారేజీల కుంగుబాటుపై విచారణలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌ను పక్కా ఆధారాలతో ప్రశ్నించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రకరకాల వాంగ్మూలాలు వచ్చిన నేపథ్యంలో ఆధారాలన్నింటినీ ముందు పెట్టి మరీ కేసీఆర్‌ను విచారించనున్నట్లు తెలిసింది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాల్లో ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్ నిర్ణయం మంత్రివర్గ ఉపసంఘం తీసుకుందని కమిషన్ ముందు పలువురు వాంగ్మూలం ఇవ్వగా.. తాజాగా మరో వాస్తవం వెలుగులోకి వచ్చింది. హరీశ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించాకే కాళేశ్వరం బ్యారేజీలపై, ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్‌పై నిర్ణయం తీసుకున్నారని వాదనలు వినిపిస్తుండగా.. మంత్రివర్గ ఉపసంఘానికి, కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధం లేదని తేలింది. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి రూ.2591 కోట్లతో అనుమతి ఇవ్వాలంటూ అప్పటి ఈఎన్సీ సి.మురళీధర్ 2016 ఫిబ్రవరి 18న ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా రు. వాటికి అనుగుణంగా ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీకి అనుమతినిస్తూ 2016 మార్చి 1న జీవో జారీ చేసింది. ఈ జీవో విడుదలైన 14 రోజుల తర్వాత అంటే 2016 మార్చి 15న మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ నాటి సీఎస్ రాజీవ్ శర్మ ఉత్తర్వులు ఇచ్చారు. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ చైర్మన్‌గా, మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావులను సభ్యులుగా నియమిస్తూ జీవో 655 జారీ చేశారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం మేరకే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని, కాళేశ్వరం నిర్మాణాన్ని క్యాబినెట్ ఆమోదించిందని ఇటీవల ఈటల కమిషన్ ఎదుట చెప్పారు. నాటి మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యుడిగా ఉన్న తుమ్మల దీన్ని ఖండించారు. మంత్రివర్గ ఉపసంఘానికి, మేడిగడ్డ నిర్మాణానికి సంబంధమే లేదని ప్రకటించారు. మరోవైపు హరీశ్ కూడా ఈటల వ్యాఖ్యలకు కొనసాగింపుగా సమాధానాలిచ్చారు. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) లేఖలతో పాటు వ్యాప్కోస్ నివేదిక తర్వాతే మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం చేపట్టినట్లు కమిషన్ ఎదుట వాం గ్మూలం ఇచ్చారు. వాస్తవానికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టడానికి అనుగుణంగా నివేదిక ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం వ్యాప్కోసకు పని అప్పగించినట్లు కమిషన్ గుర్తించింది.

## రూ.2,125 కోట్లు..

### రాష్ట్రంలోని 5 స్థానిక కంపెనీల్లో పెట్టుబడులు

### పెట్టనున్న యూఏఈ సంస్థలు శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్

### మూడేళ్లలో మరో రూ.24 వేల కోట్ల పెట్టుబడులు: శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 10:** తెలంగాణకు మరో రూ.2125 కోట్ల పెట్టుబడులు రానున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. యూఏఈకి చెందిన శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్ కంపెనీలు సంయుక్తంగా ఈ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. ఇందుకోసం రాష్ట్రానికి చెందిన ఐదు స్థానిక కంపెనీలతో ఈ రెండు సంస్థలు అవగాహన ఒప్పందం చేసుకున్నాయని అన్నారు.

ఈ ఒప్పందాలతో రాష్ట్రంలోని 5,020 మంది యువతకు కొత్తగా ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి.. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు విలేకరులతో మాట్లాడారు. "18 నెలల్లో 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఏడాదిన్నర కాలంలో రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఫలితంగా ప్రైవేటు రంగంలో లక్ష మందికి పైగా తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభించాయి. ఈ ప్రయాణంలో ఈరోజు మరో గొప్ప అడుగు ముందుకేశాం" అని అన్నారు. శైవ గ్రూప్, టారనిస్ క్యాపిటల్ సంయుక్తంగా రివలేషన్స్ బయోటెక్ లో రూ.1,360 కోట్లు, మనాకిన్ బయోలో రూ.340 కోట్లు, స్వబోధ ఇన్ఫినిటీ ఇన్వెస్ట్మెంట్స్ అడ్వైజర్స్‌లో రూ.80 కోట్లు, ఎగ్జిగెంట్ డ్రిల్లింగ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.90 కోట్లు, యంత్ర టెక్ కంట్రోల్స్‌లో రూ.255 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు.

# సత్తుపల్లి డిపో నుండి పుణ్యక్షేత్రాలకు బస్ సర్వీస్ సౌకర్యం

**ఈనెల 27 న నుండే ప్రారంభం**

**కరపత్రాలు విడుదల చేసిన మేనేజర్ యు.రాజ్యలక్ష్మి,సిఐ పింగళి నాగరాజు లు**



**అశ్వారావుపేట :**
టీజీ ఆర్టీసీ సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రా లోని అయిదు పుణ్యక్షేత్రాలకు బస్ సర్వీస్ సౌకర్యం కల్పించామని,ఈ సర్వీస్ ఈ నెల 27వ ప్రారంభం అవుతుందని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి తెలిపారు.ఈ మేరకు మంగళవారం అశ్వారావుపేట బస్ స్టాండ్ లో ఈ సర్వీస్ కు చెందిన ప్రచార కరపత్రాలను స్థానిక సీఐ నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భం వారు మాట్లాడుతూ సత్తుపల్లి డిపో నుండి 5 పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక డీలక్స్ బస్సు ను నడుపుతున్నట్లు తెలిపారు.ఈ బస్ సర్వీస్ ఈ నెల 27 శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు సత్తుపల్లి నుండి బయలుదేరి ఐదు పుణ్యక్షేత్రాలను దర్శింపచేసుకుని అదే రోజు రాత్రి 10 గంటలకు తిరిగి సత్తుపల్లి చేరుకుంటుంది అని అన్నారు.ముందుగా సత్తుపల్లి నుండి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం మండలం లోని మద్ది ఆంజనేయస్వామి ఆలయం, తరువాత ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయం, కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తో పాటు పెనుగొండ లోని కన్యకా పరమేశ్వర మాత ఆలయం, చిన్న తిరుపతిగా పేరుందిన దివ్య పుణ్యక్షేత్రం ద్వారక తిరుమల పుణ్యక్షేత్రాలను దర్శింప చేయనున్నట్లు ఆమె వివరించారు.ఈ ఐదు పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు డీలక్స్ బస్సు చార్జీ పెద్దలకు రూ. 1000 లు,పిల్లలకు రూ.500 లు రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె ప్రకటించారు. దేవాలయాలలోని ఇతర టికెట్ లు మరియు ఇతర ఖర్చులు భక్తులే భరించాలి అని ఆమె అన్నారు.మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. సిఐ పింగళి నాగరాజు మాట్లాడుతూ టీజీ ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి భక్తుల కొరకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమని అన్నారు సత్తుపల్లి డిపో పరిధిలోని, అశ్వారావుపేట, దమ్మపేట మండలాల భక్తులం దరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు,కంట్రోలర్ ఎన్.వీ.ఎస్ రావు,రిటైర్డ్ డ్రైవర్ కేవీ రావు( కంభంపాటి వెంకటేశ్వరరావు) లు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా హాజరై

# శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్.

హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,మున్సిపల్ కమిషనర్ అన్వేష్ , మాజీ కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ప్రభుత్వ విప్ కామెంట్స్**

నేడు వేములవాడ పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.తెలుగు వెలుగు న్యూస్ వేములవాడ పట్టణంలో మూడు కోట్ల పై చిలుకు నిధులతో 28 వార్డుల్లో ప్రజలు చెప్పిన ప్రాంతాల్లో సీసీ రోడ్లు సైడు డ్రైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.నేడు 7,8,11,12 వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నాం..ఇతర వార్డుల్లో కూడా పనులకు శంకుస్థాపన చేస్తున్నాం..వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధి రెండు కళ్ళల ముందుకు పోతున్నాం..ఎన్నికల ముందు వేములవాడను టెంపుల్ సిటీగా మార్చుతామని చెప్పిన మాటకు కట్టుబడి ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకు పోతున్నాం..ఆనాటి ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధి పట్టణ అభివృద్ధి పై ఇచ్చిన మాటను తప్పింది.అనాడు కేసీఆర్ రాజన్న ఆలయ తంతేలా మీద నా లగ్గం ఇక్కడే అయింది రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తానని చెప్పి రాజన్నకే సెటగోపం పెట్టాడు.గుడి చెరువులోకి మూలవాగులోకి వెళ్లే మురుగు నీటిని మళ్లించడానికి ఇంచు మించు 9 కోట్లు నిధులతో ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది. త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వం రంగురంగుల బ్రోచర్లలో మూడవ బ్రిడ్జి నిర్మాణం, ఆలయ అభివృద్ధిని వీడియోలలో చూపెట్టారు కానీ క్షేత్రస్థాయిలో అమలు చేయలేరు.కొందరు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ చేసారు ఏమైంది భూమి పూజ చేసి పనులు ప్రారంభం కాలేదు అంటున్నారు.వారి హయాంలో భూమి పూజ చేసి పది సంవత్సరాలైనా పనులు చేయలేదు.మేము భూమి పూజ చేసిన రోజు బ్రిడ్జి ఇరువైపుల నిర్వాసితులకు వచ్చి నష్ట పరిహారం ఇవ్వలేదని వాపోయారు.తీరా ఫైల్ చూస్తే పరిహారం కూడ వారికి గత ప్రభుత్వం ఇవ్వలేదు..వారికి ఇంచుమించు ఆరు కోట్లు నష్టపరిహారం ఇవ్వాలి.కానీ గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు.మేము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నష్టపరిహారం తీసుకువచ్చి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయడం జరిగింది.వర్షాకాలంలో బ్రిడ్జి నిర్మాణం మొదలుపెడితే సాంకేతికంగా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.గత ప్రభుత్వం పేదచెవిన పెట్టిన పనులను,పడావు పడగొట్టిన పనులను నేడు చేస్తున్నాం..రాజన్న ఆలయ అభివృద్ధికి 76 కోట్ల నిధులు కేటాయించి త్వరలోనే టెండర్ ప్రక్రియ కానుంది..రాజన్న ఆలయ అభివృద్ధిపై ఇప్పటికే నాలుగు సార్లు శృంగేరి వెళ్లి పీఠాధిపతి అనుమతి తీసుకొని రావడం జరిగింది..పట్టణ ప్రముఖులు, పరిరక్షణ సమితి సభ్యులు అందరి ఆలోచనలు సలహాలు సూచనలు తీసుకొని అభివృద్ధిలో ముందుకు పోతున్నాం..కొందరు మాట్లాడుతూ నిధులు



ఎక్కడివని అంటున్నారు..ఇప్పటికే 24 బడ్జెట్లో 50 కోట్లు 2025-26 బడ్జెట్లో 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది..ఇచ్చిన మాటకు కట్టుబడి 150 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగింది.. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం..వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి అనేక రూపకల్పనలు చేయడం జరిగింది..మీ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తున్నాం..రెండవ దశలో మూడవ దశలో అభివ్రుద్ధి చేస్తాం.మాకంటూ ప్రత్యేక ఎజెండా ఏమీ లేదు ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తప్ప..మీ వార్డులోకి వచ్చినప్పుడు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకెళ్లాలి..అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం..మన ప్రాంతానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది..గెలిచిన మొదటి 10 మాసాల్లో సుమారు 1000 కోట్లతో అభివ్రుద్ధి పనులు శంకుస్థాపన చేశాం..ఇందిరమ్మ రాజ్యంలో ఈ ప్రాంత ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం ..

# కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

తెలంగాణ పిసిసి పార్టీ పదవుల్లో కార్యవర్గ విస్తరణలో కూకట్పల్లికి సముచితస్థానం లభించింది. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారిని పార్టీ ఉపాధ్యక్షుడిగా అధిష్టానం నియమించింది. ఈ మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ గారు నుండి ఉత్తర్వులు విలువడ్డాయి. దీంతో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో నాయకులు రమేష్ గారిని కలిసి పుష్ప గుచ్చాలు, బొకేలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి నగరంలో ఒక్క ఎమ్మెల్యే లేకుండా పోయారు.దీంతో పార్టీ తరఫున పోటీ చేసిన వారిని ఇన్చార్జిలుగా అధిష్టానం నియమించింది .దీంతో నియోజకవర్గాల్లో పార్టీకి కొంతమేర జోష్ వచ్చింది. కూకట్పల్లి నుండి పోటీ చేసిన రమేష్ గారిని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులయ్యారు. నాటినుండి నిత్యం పార్టీకి ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్య ఏదైనా ఎంత పెద్దదైనా పరిష్కరించేందుకు శక్తిమేర కృషి చేసారు. దీంతో ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క కూకట్పల్లి నియోజకవర్గం నుంచే 20వేల ఓట్లు అధికంగా సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా రమేష్ గారు పార్టీని అంటిపెట్టుకొని ఉన్న విధానం కార్యకర్తలు లకు అందుబాటులో ఉన్న తీరు సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపే చొరవ నిజాయితీ, పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధానం అధిష్టానం దృష్టిలో పడింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో రమేష్ గారిని మాత్రమే పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించేలా చేసింది. దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి గారి మరణంతో ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో సరైన నాయకత్వం లేక



పార్టీ శ్రేణులు పూర్తిగా డీలాపడ్డాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% కాంగ్రెస్ నాయకుల పై లెక్కకు మిక్కిలి కేసులు పెట్టి వేధించి పార్టీని పూర్తిగా బలహీన పరిచింది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాటంతో మన ప్రియతమ నేత శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలం గాణలో అధికారంలోకి రావడం మళ్లీ పార్టీ పునర్జీవం పొందినట్లయింది. నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రమేష్ గారిని కూకట్పల్లి నియోజకవర్గంలో పోటీలో దించారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా రమేష్ గారు ముందుండి పార్టీని నడిపిస్తున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ పిజెఆర్ ను మరిపించేలా రమేష్ గారు ప్రజల కోసం కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. రమేష్ గారు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అధిష్టానంతో పాటు నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో తాజాగా సీఎం రేవంత్ భేటీ అయ్యారు. కొత్త మంత్రుల శాఖల కేటాయింపుపై చర్చిస్తున్నారు. కాగా, కొత్తగా రాష్ట్ర మంత్రివర్గంలోకి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేరిన విషయం తెలిసిందే. వీరికి ఏ శాఖలు ఇవ్వబోతున్నారు?.. అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీఎం దగ్గర శాఖలు కేటాయిస్తారా?. ఇతర మంత్రులకు తగ్గించి.. ఈ ముగ్గురికి కేటాయిస్తారా అన్నది సస్పెన్స్‌గా మారింది. దీనికి మరికొన్ని గంటల్లో తెరపడే అవకాశం ఉంది. దీనిపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైకమాండ్ పెద్దలతో భేటీ అవుతున్నారు.

## వేములవాడ పట్టణంలో మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి:

**డిమాండ్ చేసిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు.**



**తెలుగు వెలుగు న్యూస్ వేములవాడ** నియోజకవర్గ పరిధిలో మహిళల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు బాలుసాని వంశీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అందిస్తున్నాయని ప్రకటిస్తున్నప్పటికీ, ప్రభుత్వరంగంలో రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో, విద్యార్థులపై పన్నుల మోత మోపుతున్నట్లు తెలిపారు.ముఖ్యంగా పరీక్షల సమయాల్లో విద్యార్థులపై ఒత్తిడి తేవడం,ఫీజుల పేరుతో మానసికంగా వేధించడమన్నవి విపరీతంగా పెరిగాయని అన్నారు.పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే వేములవాడ పట్టణంలో మహిళల కోసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఇది మహిళా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేస్తుందనీ,గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు అండగా నిలుస్తుందని వంశీ కృష్ణ తెలిపారు.

# ఆన్ లైన్ మ్యాప్స్ చూస్తూ వెళ్లి గాల్లో వేలాడారు!

**యూపీలో మరోసారి ఆన్‌లైన్ మ్యాప్స్ తప్పిదం..**

**ఫ్లైఓవర్‌పై నుంచి పడబోయిన కారు**

**నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్‌పైకి దూసుకెళ్లి వేలాడిన వాహనం**

**సురక్షితంగా బయటపడ్డ కారులోని ప్రయాణికులు**




ఆన్ లైన్ మ్యాప్స్ వచ్చాక కొత్త ప్రదేశంలో దారి కోసం వెతుక్కునే శ్రమ తప్పింది. వాహనంలోనే మ్యాప్స్ చూస్తూ గమ్యం చేరుకోవచ్చు. అయితే, ఈ మ్యాప్స్ ను గుడ్డిగా నమ్మ వద్దని తాజాగా ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ సంఘటన తెలియజేస్తోంది. మ్యాప్ లో గమ్యం ఫీడ్ చేసి, అది చూపించిన మార్గంలో గుడ్డిగా వెళితే ఒక్కోసారి ప్రమాదంలో పడతామని హెచ్చరిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌లో ఆన్‌లైన్ మ్యాప్ చూస్తూ డ్రైవర్ కారు నడపడంతో అదికాస్తా నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పైకి తీసుకెళ్లింది.ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో కారు గాల్లో వేలాడుతూ ఆగిపోయింది. ఈ ఘటన జాతీయ రహదారి 24పై జరిగింది. అదృష్టవశాత్తూ కారులోని వారందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. కారు డ్రైవర్ ఆన్‌లైన్ మ్యాప్ సూచనలను అనుసరిస్తూ వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్‌ను మ్యాప్ గుర్తించకపోవడంతో ఈ దుర్ఘటన జరిగింది.ఉత్తరప్రదేశ్‌లో గతేడాది కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. అయితే, అది విషాదంగా ముగిసింది. గూగుల్ మ్యాప్స్ చూస్తూ ప్రయాణిస్తున్న ఓ కారు నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు సోదరులతో సహా ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. బరేలీ నుంచి బదౌన్ జిల్లాలోని దాతాగంజ్‌కు వెళ్తుండగా ఫరీద్‌పూర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. దెబ్బతిన్న వంతెన గురించి గూగుల్ మ్యాప్స్‌లో సమాచారం లేకపోవడంతో, డ్రైవర్ కారును దానిపైకి నడిపాడు. దీంతో వాహనం దాదాపు 50 అడుగుల లోతున్న నదిలో పడిపోయింది.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్:జూన్ 10** దేశ రాజధాని ఢిల్లీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవిం చింది. ద్వారకా ప్రాంతం లోని ఓ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అపార్ట్‌మెంట్ లోని ఆరో అంతస్తు నుంచి మంటలు ఎగిసిపడుతు న్నాయి. సంఘటన స్థలానికి 8 అగ్గిమాపక యంత్రాలు చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు కొనసాగిస్తు న్నాయి.ఈ మంటలో ముగ్గురు చిన్నారులు చిక్కుకున్నట్టు సమాచారం అగ్నిప్రమాదంతో భయాం దోళనకు గురైన అపార్ట్‌మెం ట్ వాసులు ప్రాణాలను కాపాడుకునేందుకు పరు గులు తీశారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు భవనం పై నుంచి కిందపడిపోయి నట్లు తెలిసిందివారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అంతేకాదు, పలువురు నివాసితులు ఈ మంటల్లో చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని ఎనిమిది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పివేస్తున్నారు. భవనంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రయ త్నిస్తున్నారు. అగ్నిప్రమాదా నికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# హంతక భార్యలు వివాహ వ్యవస్థకు ముప్పు తెస్తున్నారా



ఇటీవలి కాలంలో కొన్ని నేర ఘటనలు దేశవ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. అలాంటి వాటిలో ఎక్కువగా విలన్లు.. మహిళలు, భార్యలే. తాజాగా దేశవ్యాప్తంగా నేషనల్ మీడియాలోనూ మార్మోగిపోతున్న పేరు సోనమ్ రఘువంశీ. తన భర్త రాజా రఘువంశీని హనీమూన్‌కు అని మేఘాలయ తీసుకెళ్లి అక్కడ అడవుల్లో సుపారీ గ్యాంగ్ తో చంపించేసి..తాను మాత్రం ప్రియుడితో గడిపేందుకు యూపీ వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ కు చెందిన ఆర్థికంగా బలంగా ఉన్న రెండు రఘువంశీ కుటుంబాలు ఇప్పుడు తమ కుటుంబాలదుస్థితిని తల్చుకుని దిగులుప డుతున్నారు.

**భార్యల దురాగతాల క్రైమ్ న్యూస్ వైరల్**

ఒక్క సోనమ్ కాదు..ఇటీవల వారానికో క్రైమ్ కథ .. అదీ కూడా భార్యల ఘోరాలు వైరల్ అవుతున్నాయి. ఓ భార్య నేవీలో పని చేసే భర్తను ముక్కలు చేసి డ్రమ్ములో వేసి సిమెంట్ పోస్తుంది. మరో భార్య ప్రియుడితో కలిసి భర్తను పాము కాటు వేయించి చంపేస్తుంది. ఇలాంటివి చెప్పుకుంటే లెక్కలేనన్ని. వీటికి తోడు భార్యల వేధింపులకు భరించలేక ఆత్మహత్యలు చేసుకునే భర్తల సంఖ్య పెరిగిపోయింది. బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య ఘటన పెను సంచలనం సృష్టించింది. అలాంటి ఆత్మహత్యలు తర్వాత పదుల సంఖ్యలో బయటకు వచ్చాయి. ఎప్పటికప్పుడు ఈ భార్యల దురాగతాలే వైరల్ అవుతున్నాయి.

**పెళ్లి చేసుకోకపోవడం బెటర్ అంటున్న నెటిజన్లు**

ఇలాంటి నేరాలతో చాలా మంది నెటిజన్లు భయపడుతున్నారు. తాము పెళ్లి చేసుకోకూడదని అనుకుంటున్నామని%ొ% ఈ కాలం అమ్మాయిలు మారిపోయారని అంటున్నారు. పెళ్లి కాక ముందు శారీరక సంబంధం లేని అమ్మాయిలే ఉండటం లేదని కొంత మంది చాలెంజ్ చేస్తున్నారు. వివాహ వ్యవస్థకు అమ్మాయిల తీరుతో పెద్ద ముప్పు ఏర్పడిందని కామెంట్లు చేస్తున్నారు. మగాళ్ల బాధలను పట్టించుకునేవారు కావాలని అంటున్నారు. మహిళల నేరాల గురించి బయటకు వచ్చినప్పుడల్లా వివాహ వ్యవస్థతో పాటు మహిళల హక్కులపై చర్చ ప్రారంభమవుతోంది.

**సమాజం మారలేదు.. తేడా సోషల్ మీడియానే**

అయితే కాస్త లోతుగా ఆలోచిస్తే చాలా మంది సమాజం ఏమీ మారలేదని కొంత మంది గుర్తు చేస్తున్నారు. కోట్ల కుటుంబాలు ఉన్న దేశంలో వివాహ వ్యవస్థ చాలా బలంగా ఉంది. ఎక్కడో ఓ చోట జరిగే నేరాలతో మొత్తం వ్యవస్థకు ముప్పు వస్తుందని.. అందరూ అలాగే ఉంటారనుకోవడం మంచిది కాదని అంటున్నారు. అప్పటికి ఇప్పటికీ తేడా సోషల్ మీడియా మాత్రమే. విపరీతంగా జరిగే ప్రచారాల వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయంటున్నారు.

# కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ...!!



కాళేశ్వరం కమిషన్ ఎదుట బీఆర్ఎస్ కీలక నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విచారణ ముగిసింది.దాదాపు 40 నిమిషాల పాటు హరీష్ రావును కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను తెలుసుకున్నారు. రీడిజైనింగ్‌తో పాటు పలు కీలక అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ అనంతరం హరీష్ రావు హుటాహుటిన ఎర్రబెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లు వెళ్లారు.కేసీఆర్‌తో భేటీ అయ్యి విచారణకు సంబంధించిన అంశాలను వివరించారు. కాళేశ్వరం కమిషన్ ఎంక్వైరీ అనంతరం వీరు భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. కాగా, విచారణ అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చానని అన్నారు. ఆధారాలు కూడా సమర్పించినట్లు తెలిపారు..

# కర్నూలులో రిలయన్స్ బెవరేజెస్ యూనిట్ !

రిలయన్స్ ఏపీలో వివిధ రంగాల్లో భారీ పెట్టుబడులకు ముందుకు వస్తోంది. ఇప్పటికే అరవై ఐదు వేల కోట్ల పెట్టుబడుల ప్రణాళికల్ని ప్రకటించింది. వాటికి సంబంధించిన గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమయింది. కొత్తగా.. కర్నూలు జిల్లాలో బెవరేజెస్ ప్లాంట్ పెట్టాలని నిర్ణయించుకుంది. వెనుకబడిన కర్నూలు జిల్లాలో రిలయన్స్ ప్లాంట్ పారిశ్రామిక అభివృద్ధికి ఊతం అయ్యే అవకాశం ఉంది.రిలయన్స్ విభిన్న రంగాల్లో భారీ పెట్టుబడులు పెడుతోంది. దేశవ్యాప్తంగా విస్తృతమైన సూపర్ మార్కెట్ వ్యవస్థలో సొంత బ్రాండ్ల ఉత్పత్తులను విక్రయిస్తోంది. వాటికి కావాల్సిన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేసే అవకాశం ఉంది. బెవరేజెస్ యూనిట్ అలాంటివి సక్సెస్ అయితే ఇతర అనుబంధ పరిశ్రమలతో పాటు అలాంటి ఉత్పత్తుల ఫ్యాక్టరీలు ఇతర కంపెనీలు పెట్టే అవకాశం ఉంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమను తయారీ రంగానికి హబ్ గా చేయాలన్న పట్టుదలతో పరిశ్రమల్ని ఆకర్షిస్తు న్నారు. అనంతపురం, కడప కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియా, చిత్తూరు, కర్నూలులో వివిధ రకాల తయారీ రంగ పరిశ్రమల ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. వాటిలో సగం గ్రౌండ్ అయినా రాయలసీమ యువతకు లక్షల్లో ఉద్యోగాలు లభిస్తాయి.




# మరో కొత్త పథకం ప్రవేశపెట్టనున్న రేవంత్ ప్రభుత్వం



తెలంగాణలో 'బాల భరోసా' పేరుతో మరో కొత్త పథకం

ఈ పథకం ద్వారా ఐదేళ్ల లోపు చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపిన మంత్రి సీతక్క అవసరమైతే ఉచితంగా శస్త్రచికిత్సలు చేయబడతాయని వెల్లడి సచివాలయంలో నిన్న జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించిన మంత్రి సీతక్క.

# షర్మిల టార్గెట్‌గా సుంకర పద్మశ్రీ సమావేశం

- అడ్డుకున్న నేతలు, తోపులాట!- కడప కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు
- భేటీని అడ్డుకున్న షర్మిల వర్గీయులు- ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట
- షర్మిల కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించారని పద్మశ్రీ విమర్శ
- షర్మిల పనితీరుపై రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేస్తానని హెచ్చరిక
- ప్యాకేజీ తీసుకునే షర్మిలపై పద్మశ్రీ విమర్శలంటూ షర్మిల వర్గం ఆరోపణ




పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకిప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లక్ష్యంగా కడపలో నిర్వహించిన ఓ సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఏఐసీసీ సభ్యురాలు సుంకర పద్మశ్రీ ఏర్పాటు చేసిన ఈ భేటీని షర్మిల వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కడపలోని ఐఎంఏ హాలులో నిన్న జరిగిందీ ఘటన. వివరాల్లోకి వెళితే.. సుంకర పద్మశ్రీ ఆదివారం రెండు రోజుల పర్యటన నిమిత్తం కడపకు చేరుకున్నారు. పర్యటనలో భాగంగా నిన్న ఆమె ఐఎంఏ హాలులో కొందరు కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో మాజీ డీసీసీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, నజీర్ అహమ్మద్ (ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు), ఎస్ఏ సత్తార్‌తో పాటు మరికొందరు అసమ్మతి నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశం ఉద్దేశం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పనితీరుపై చర్చించడమేనని సమాచారం.అయితే, ఈ సమావేశం గురించి తెలుసుకున్న షర్మిల మద్దతుదారులు డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి నాయకత్వంలో అక్కడికి చేరుకున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఇర్ఫాన్‌బాషా, అశోక్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, శివమోహన్ రెడ్డి, మైనుద్దీన్ తదితరులు సుంకర పద్మశ్రీ సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. "వైఎస్ షర్మిలారెడ్డి జిందాబాద్" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా పద్మశ్రీ వర్గం "రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేయడంతో పరిస్థితి మరింత వేడెక్కింది.ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తోపులాటకు దారితీసింది. ఒకానొక దశలో నేతలు చొక్కాలు పట్టుకుని ఘర్షణకు దిగేంత వరకు వెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.సమావేశం అనంతరం సుంకర పద్మశ్రీ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టించారని తీవ్ర ఆరోపణలు చేశారు. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి షర్మిల కేవలం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. షర్మిల పనితీరు సరిగా లేదని, ఈ విషయాన్ని తాను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని పద్మశ్రీ స్పష్టం చేశారు.మరోవైపు, షర్మిలకు వ్యతిరేకంగా సుంకర పద్మశ్రీ వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్‌లోని షర్మిల వర్గం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకర పద్మశ్రీ ఒక పథకం ప్రకారం ఎవరో ఇచ్చిన ప్యాకేజీ తీసుకుని కడపకు వచ్చి షర్మిలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందని వారు తెలిపారు. ఈ ఘటన కడప జిల్లా కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలను మరోసారి బహిర్గతం చేసింది.

# నేడు ఖర్గేతో సీఎం రేవంత్ సమావేశం




TG: AICC అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో మంగళవారం %జవీ% రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రుల శాఖల మార్పులు, చేర్పుల విషయంపై ఆయనతో చర్చించనున్నట్లు సమాచారం. అనంతరం ఆయన ఆమోదంతో శాఖలను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. దీనితో పాటుగా పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర వాటి గురించి చర్చించనున్నట్లు తెలుస్తోంది.

# నేడు మోదీతో పార్లమెంటరీ బృందాల భేటీ




ఉగ్రవాదులకు మద్దతిస్తున్న పాక్ వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించిన 7 అఖిల పక్ష పార్లమెంటరీ బృందాలు ఇండియాకు చేరుకుంటున్నాయి. ఇవాళ సాయంత్రం వారు ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. తమ పర్యటన విశేషాలను ఆయనకు వివరించనున్నారు. కాగా ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. వీటికి రవి శంకర్ ప్రసాద్, జైజయంత్, సంజయ్ కుమార్, శ్రీకాంత్ షిండే, శశిథరూర్, కనిమొళి, సుప్రియ నేతృత్వం వహించారు.

# పాక్లో బలమైన నాయకత్వం ఉంది: ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పాకిస్థాన్పై పొగడ్తలు గుప్పించారు. పాక్లో బలమైన నాయకత్వం ఉందన్న ఆయన.. ఈ విషయాన్ని కొందరు అంగీకరించరంటూ భారత్ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే, ట్రంప్ భారత్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, కాల్పుల విరమణ గురించి మాట్లాడారు. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ సైనిక చర్య చేపట్టిన క్రమంలో, పాకిస్థాన్ తన శాంతి విజ్ఞప్తికి స్పందించిందని ట్రంప్ పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమిషన్ చైర్మన్‌గా తీర్పులిచ్చేస్తున్న కేటీఆర్ !



కాళేశ్వరం కమిషన్ చైర్మన్ గా జస్టిస్ పీసీ ఘోష్ ను తప్పించి, కేటీఆర్ ఎప్పుడు నియామకం అయ్యారు? అని ఆశ్చర్యపోకండి..కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ , హరీష్ రావులకు ఇచ్చిన నోటీసులపై కేటీఆర్ స్పందిస్తూ చేసిన వ్యాఖ్యలు వింటే.. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ కేటీఆరేమోననే అనుమానం కలిగేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.సోమవారం ఓ ఛానెల్ తో కేటీఆర్ మాట్లాడారు. మంత్రివర్గ ఆమోదంతోనే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టామని , కాళేశ్వరం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం అని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆయనకు ఆయనే సర్టిఫికేట్ ఇచ్చుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు హరీష్ రావు హాజరై పూర్తి విషయాలను వెల్లడించారు.. కేసీఆర్ విచారణలో కొత్తగా చెప్పాల్సినది ఏమి లేదని చెప్పేశారు. హరీష్ రావు అన్ని వివరాలను వెల్లడించారా? ఆయన చెప్పిన వివరాలన్నీ వాస్తవమైనవేనా? హరీష్ విచారణతో ఇక, కేసీఆర్ ను విచారించడం అక్కరలేదా? అనేది కమిషన్ నిర్ణయిస్తుంది.అయినా , కేటీఆర్ మాత్రం ఇక కేసీఆర్ విచారణ అక్కర్లేదని మాట్లాడటం చూస్తుంటే.. కమిషన్ చైర్మన్ గా కేటీఆర్ వ్యవహరిస్తున్నట్టుగా ఉందని సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. మరోవైపు..విచారణ నేపథ్యంలో కేటీఆర్ కు లోలోపల భయం కూడా పట్టుకుందని కామెంట్స్ చేస్తున్నారు.

# 'జగన్ వెధవన్నర వెధవ'



ఏపీ మాజీ సీఎం జగన్ 'వెధవన్నర వెధవ' అంటూ కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత రేణుకా చౌదరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'జగన్ పుట్టగానే విజయమ్మ అతని గొంతు పిసికి చంపాల్సింది. జగన్ తొలి నుంచి అమరావతికి వ్యతిరేకంగానే ఉన్నాడు. మూడు రాజధానుల పేరుతో ఆయన ఆడిన డ్రామాలు అందరికీ తెలుసు. మహిళల్ని కించపరిచిన జర్నలిస్టు శ్రీనివాస్, కృష్ణంరాజును కఠినంగా శిక్షించాలి' అని రేణుకా డిమాండ్ చేశారు.

# గద్దర్ అవార్డుల మొమెంటో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

**గద్దర్ ను గుర్తు చేసేలా సినీ అవార్డుల జ్ఞాపిక - జ్ఞాపికను విడుదల చేసిన తెలంగాణ సర్కార్**

**ఈ నెల 14న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం - హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




దశాబ్దకాలం తర్వాత తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినిమా అవార్డులను ప్రకటించిన విషయం విదితమే. గద్దర్ అవార్డుల విజేతలను ఇదివరకే ప్రకటించిన ప్రభుత్వం, ఈ నెల 14న హైటెక్స్ వేదికగా అవార్డుల ప్రధానోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి, పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా, ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. 14వ తేదీన జరగనున్న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు విజేతలకు జ్ఞాపికలను అందజేస్తారు. ఈ వేడుక కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

# మామూలోడు కాదు ప్లాన్ ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయారా?

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎట్టకేలకు హైదరాబాద్ చేరుకోవడంతో ఈ కేసు ఓ కొలిక్కి వస్తుందని అనుకున్నారు. కానీ, విచారణలో పోలీసులు అడిగే ప్రశ్నలకు తన ఇంటలిజెన్స్ తెలివితో ప్రభాకర్ రావు సమాధానాలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. ఎస్ఐబీ చీఫ్ గా పని చేసిన ఆయనకు ఈ కేసులో దొరక్కుండా ఉండాలంటే ఏ ప్రశ్నకు ఎలాంటి సమాధానం చెప్పాలి? ఏ ప్రశ్నను దాటవేయాలి అనేది పక్కాగా తెలిసి ఉంటుంది. అందుకే తప్పించుకునేలా ప్రభాకర్ రావు సమాధానాలు చెబుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కొనసాగుతోంది. విచారణ ప్రక్రియను మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు పోలీసులు. అయితే, పోలీసుల ప్రశ్నలకు ప్రభాకర్ రావు చాకచక్యంగా సమాధానాలు చెబుతున్నారని అంటున్నారు. హార్డ్ డిస్క్ లకు సంబంధించి ప్రశ్నిస్తే వాటిపై సమాధానం చెప్పకుండా మౌనం వహించారట. ఎస్ఐబీ చీఫ్ గా పని చేసినప్పటికీ తను మాత్రమే



ఫైనల్ కాదని, తనపై ఇంకా ఉన్నతాధికారులు ఉన్నారని ప్రభాకర్ రావు సిట్ విచారణలో చెప్పినట్లుగా తెలుస్తోంది. తాను చేసిన ప్రతి పని వారందరికీ తెలుసు అని, వారికి తెలియకుండా తాను ఏం చేయలేదని చెప్పినట్లుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు ప్రభాకర్ రావు విచారణపై సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఆయన మామూలోడు కాదని, తమలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నారని విమర్శించారు. అమెరికాలో ప్రభాకర్ రావుకు కేసీఆర్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ తంతు పూర్తి అయిందని, ఆ తర్వాతే ఆయన పథకం ప్రకారం లొంగిపోయి విచారణకు వచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కోర్టు నిబంధనలకు లోబడి ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు బండి సంజయ్. ఆయనతోపాటు వెనక ఉన్న సూత్రధారులను కూడా దోషులుగా తేల్చాల్సి ఉందన్నారు.

# పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి

**బాల్కొండ జూన్ 10:-** నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి పట్టుదలతో తెలంగాణ నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభించడానికి కేంద్ర హెూం %ఉ% సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా వస్తున్నారని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాయామ మైత్రి ఫెడరేషన్ అధ్యక్షులు వి.సత్య గౌడ్, సెక్రటరీ బి.నర్సింగ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయని ,ప్రారంభోత్సవ సమయంలో, శ్రీ అమిత్ షా జీ జాతీయ పసుపు బోర్డు యొక్క అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారు, ఇది సాధికారత, ఆవిష్కరణ మరియు భారతదేశం



యొక్క పసుపు-పెరిగే సమాజానికి ప్రపంచ మార్కెట్ యాక్సెస్ యొక్క కొత్త శకానికి ప్రతీకగాని లుస్త%శీ%దని వారూ వివరించారు.

**పూరవస్తు శాఖ పాత చట్టాలు సవరించాలి**

గత కాంగ్రెస్ హయాంలో దేశంలోని పూరవస్తు శాఖ ఆదినంలో ఉన్న చరిత్రత్మిక కట్టడాలా మరమ్మతులు చేయరాదాని అనే పాత చట్టాలను సవరించాలని నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు డి. అరవింద్ ద్వారా పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశం ప్రస్తావనకు తేవాలని ఏం. పి ని కోరగా వారూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో సమస్య పై చర్చకు తీసుకవస్తామని హామీ ఇచ్చారాని అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు జి. మల్లేస్, బి. సత్యనారాయణ, బి.ఆర్. నర్సింగ్ రావు,ఎస్. సంతోష్, డా,, పవన్,ఏం. పి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్లమెంట్ సమావేశాల్లో చరిత్రత్మిక కట్టడాలా మరమ్మతుల సవరణ అంశం పై ప్రశ్న లేవనేత్తే సమయంలో అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమితి బాద్యుల్ని ఢిల్లీ కివెళ్ళడానికి పార్లమెంట్ సభ్యులు అనుమతిని ఇవ్వాలని జి. మల్లేస్, బి. సత్యనారాయణ, బి.ఆర్. నర్సింగ్ రావు,ఎస్. సంతోష్, డా,, పవన్ యం. పి. కి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా అల్లకొండ ఖిల్లా మరమ్మత్తుల కోసం ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేయగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ,పి. ఏం. ఓ కార్యాలయం నుండీ స్పందన రావడం అభినంద నీయమని జి. మల్లేస్, బి. సత్యనారాయణ, బి.ఆర్. నర్సింగ్ రావు,ఎస్. సంతోష్, డా,, పవన్ హర్షం వ్యక్తం చేశారు.

# జోరుగా కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**బాల్కొండ జూన్ 10:-** నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గం లో మంగళవారం రోజు రెవెన్యూ సదస్సులో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలోని రైతులు భూ సమస్యలపై విజ్ఞప్తి పత్రాలను స్థానిక రెవెన్యూ తాసిల్దార్ శ్రీధర్ కు దరఖాస్తులను సమర్పించు కున్నారు, ఇందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా దరఖాస్తులు పూర్తి చేయడంతో పాటు సమస్యను తహశీల్దార్ కు విన్నవించుకోవడం విశేషం. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీధర్ గారు మా ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వ హించడం పట్ల రైతులు తమ సమస్యలను విన్నవించు కుంటున్నారని దీనివల్ల ఎంతో కాలం ఉన్న భూ సమస్యల విషయాలు తీర్చుకునే%శీ%దుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా గత తొమ్మిదిన్నర ఏళ్ల ప్రభుత్వ హయములో ధరణి పేరుతో రైతుల భూ సమస్యలు తీర్చలేదని, పైగా ధరణిలో అనేక అవకతవకులు జరిగాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతము తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల వల్ల మా సమస్యలు తీర్చుకునే అవకాశం



లభించిందని శ్రీ నిమిషాంబ దేవి ఆలయ అభివృద్ధి సొసైటీ కార్యదర్శి బి ఆర్ నర్సింగ్ రావు అన్నారు.

# పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బోజ్జి శ్రీకాంత్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 10 తెలుగు వెలుగు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం విద్యార్థులను విద్య రంగానికి దూరం చేయడంలో భాగమే గత కేసీఆర్ పాలనలో ఉన్న దౌర్భాగ్యమైన పరిపాలననే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వము అనుసరిస్తున్నది. అని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, వివిధ వర్గాల పేద ప్రజల విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం



కల్పించాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా ( పిడిఎస్ యు) డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం. 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం. 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం. ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి? 1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి చెయ్యలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని రక్షణ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి. లేకపోతే పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# ఈ నెలాఖరున రాష్ట్రానికి అమిత్



TG: నిజామాబాద్లో ఈ నెలాఖరున జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఎంపీ అర్వింద్ తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పసుపు బోర్డు లోగోను ఆయన ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.

# రెండేళ్లలో అమెరికా తరహా రహదారులు: నితిన్ గడ్కరీ



రెండేళ్లలో దేశంలోని రహదారులు అమెరికాలోని రోడ్లలా మారుతాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. సరైన రోడ్లతో లాజిస్టిక్స్ ధరలు 16%నుంచి 9శాతానికి తగ్గాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇది ఎగుమతులను పెంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. దీంతో వ్యవసాయం, తయారీ, సేవా రంగాలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రహదారి వ్యవస్థ ఉన్న భారత్లో 1,46,000%ఎఎ% నేషనల్ హైవేలు ఉన్నాయని చెప్పారు.

# భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలి: షర్మిల



AP: అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్మన్భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పొరపాటు జరిగిందని క్షమాపణలు చెప్పడం కనీస విజ్ఞత అని పేరొ ్కన్నారు. జగన్ కూడా క్షమాపణ కోరితే సంతోషిస్తానన్నారు. అమరావతి మహిళను కించపరిచేలా సాక్షిలో చర్చలు జరగడం దారుణమన్నారు. సాక్షి పత్రిక, ఛానల్.. ప్రజాసమస్యలను విస్మరించి వైసీపీకి ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.

# వాలీబాల్ అకాడమీలలో ఖాళీలను భర్తీ చేయుటకు వాలీబాల్ అకాడమీ ఎంపికలు..



**తెలుగు వెలుగు న్యూస్ జూన్ 10.** సిరిసిల్ల..తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు 2025- 26 విద్యా సంవత్సరానికి ఈరోజు రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో , సిరిసిల్ల మరియు సరూర్నగర్ వాలీబాల్ అకాడమీ లలో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయుటకు,వాలీబాల్ అకాడమీ ఎంపికలు రాజన్న సిరిసిల్ల డివైఎస్ఓ ఏ రాందాసు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎంపికలకు సరూర్నగర్ డివైఎస్ఓ వెంకటేశ్వరరావు, మరియు తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీకృష్ణ ప్రసాద్,వాలీబాల్ అకాడమీ కోచ్ రమాదేవి, వీరారెడ్డి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అకాడమీ కోచ్ సంపత్ మరియు ఉమ్మడి జిల్లా సెక్రెటరీ గిన్నె లక్ష్మణ్ అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కుమార్ కూడ ఈ యొక్క సెలక్షన్లలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఇందులో దాదాపు బాల బాలికలు అందరూ 115 మంది వరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది.

# మీ ఎమ్మెల్యే సూపర్

**ఎమ్మెల్యే శంకర్ ను అభినందించిన టిపిసిసి చీఫ్**



మీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని విషయాలలోనూ సూపర్.. అంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేకంగా అభినందనలు కురిపిస్తూ ప్రశంసిస్తూ కితాబు ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ శంకర్ షాద్ నగర్ నియోజకవర్గానికి ఓ భరోసా అని ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ప్రగతి దిశగా దూసుకు వెళుతున్నారని, అందరినీ కలుపుకుపోతూ నియోజకవర్గాన్ని ఒక తాటిమీద ముందుకు నడిపిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మాటల్లో రాష్ట్రంలోనే షాద్ నగర్ నియోజకవర్గ నెంబర్ వన్ అంటూ సంబోధించారు. అదేవిధంగా రాహుల్ గాంధీ భారతదేశాన్ని రాజకీయంగా, భౌగోళికంగా పూర్తిగా చదివిన వ్యక్తి అని అభినందించారు. ఇలాంటి వ్యక్తులకు ప్రజల అండ ఉంటే ఏదైనా సాధిస్తారని అన్నారు. రాష్ట్ర పార్టీలోనే వీర్లపల్లి శంకర్ అంటే పార్టీకి ఒక పెద్ద భరోసాని ఆయన ప్రశంసించడం గమనార్హం. నియోజకవర్గంలో జరిగిన ఈ కార్యక్రమానికి రావడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని, ఇక్కడ తనకు ఎంతో ఆదరణ లభించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొనడం విశేషం

# ఇందిరమ్మ ఉక్కు మనిషి మోడీ ట్రంపు మనిషి

**షాద్ నగర్ సభలో బిజెపి పై విరుచుకుపడ్డ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**ఇందిరమ్మతో ఆయనకు పోలికేంటి..? - ట్రంపు చెబితే తోకముడిచిన మోడీ..**

**కులాలు, మతాల చిచ్చు తప్ప పాలన తెలియని ప్రధాని - యుద్ధ విమానాల లెక్క చెప్పడానికి జంకుతున్న మోడీ ప్రభుత్వం**

**మూడుసార్లు గెలిచి ఏం చేశాడో చెప్పగలడా..? - బండి సంజయ్, కిషన్ రెడ్డి మంత్రులుగా అన్ ఫిట్..**

**లౌకికవాదమే సామరస్యానికి పునాది.. - బాపు మార్గంలోనే అంబేద్కర్ ఆశయాలతో నడుద్దాం..**

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు**



పాకిస్తాన్ తో ధైర్యంగా భారత్ యుద్ధరంగంలోకి దిగింది.. అమెరికా మధ్యవర్తిత్వాన్ని తిప్పి కొట్టింది.. పాకిస్తాన్ ను తేరుకోలేని దెబ్బ కొట్టింది.. అది ఇందిరమ్మ ఘనత.. ఆమె ఉక్కుమనిషి.. మరి మోడీ.. మన వాళ్లను కాపాడడంలో విఫలమయ్యారు.. చంపిన వాళ్లను శిక్షించడంలో తోక ముడిచారు.. చివరికి యుద్ధాన్ని కూడా అర్ధాంతరంగా ఆపి ట్రంప్ కు దాసోహం అన్నారు.. ఇందిరమ్మతో మోడీకి పోలిక ఏంటి..? మోడీ పదవుల కోసం పుట్టిన మనిషి.. గాంధీ కుటుంబం త్యాగాల కోసం పుట్టింది.. అని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ "వీర్లపల్లి శంకర్" ఆధ్వర్యంలో జరిగిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఓవైపు మతవిద్వేశాలను రెచ్చగొడుతూ, మరోవైపు బయటి దేశాలకు ఊడిగం చేస్తున్న మోడీ నుంచి ప్రజలను కాపాడేందుకు, దేశ సమగ్రతను ఆవిష్కరించేందుకు సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టి దానినే రాజకీయంగా భావించే బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 400 స్థానాలు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేయాలని చూసిన మోడీకి భారతదేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఉన్నతమైన ఆలోచనలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దళిత, బడుగు వర్గాలకు అండగా నిలిస్తే ఆ రాజ్యాంగాన్ని నిండు పార్లమెంటులో అపహాస్యం చేయడం బిజెపికే చెల్లిందన్నారు. రాజ్యాంగాన్ని తొలగించి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. భారత సమూహాన్ని ఒక్క పిలుపుతో ముందుకు నడిపి స్వరాజ్యాన్ని తెచ్చిన మహాత్మా గాంధీని విమర్శించే స్థాయికి బిజెపి దిగజారింది అన్నారు. అందుకే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందన్నారు. దేశ సంపదలో 40 శాతం అంబానీలకు, ఆదానీలకు అంట కడుతూ దళిత వర్గాలకు మట్టిని మిగిలిస్తున్న హీనస్థితి, దీనస్థితి భారతీయ జనతా పార్టీదని ఆయన స్పష్టం చేశారు. అందుకే కులగణన ద్వారా ఎవరి శాతం ఎంతో తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ పట్టుపట్టారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించి అధికారంలోకి తీసుకువచ్చిన నేతలు కార్యకర్తల కోసం త్వరలోనే నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసినప్పటికీ ప్రజల కోసం వివిధ పథకాలతో ముందుకు సాగుతున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రధాని మతం పేరుతో ప్రజలను వేరు చేస్తూ అంబానీ ఆదానీలతో చేయి కలిపి సామాన్య ప్రజలపై జిఎస్టి, పెట్రోలు, డీజిల్ ధరలు మోపుతున్నారని అన్నారు. దేశానికి నిజమైన శత్రువులు మోదీ, అమిత్ షా అని ఆయన ఆరోపించారు. పాకిస్తాన్తో యుద్ధం అర్ధాంతరంగా ఎందుకు ఆపాల్సి వచ్చిందో, అసలు ఎన్ని యుద్ధ విమానాలు నేలకులై లెక్క చెప్పడానికి కూడా భయపడుతున్న మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ట్రంపు చెప్పగానే యుద్ధం ఆపడం వెనుక అంతర్యం ఏమిటో? ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తే, అదే 10 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి సర్వనాశనం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, మహనీయుల చరిత్రలను వక్రీకరించాలని చూస్తున్న వీరి ప్రయత్నాలను సమైక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మోడీకి దేశం మీద కన్నా తన పదవి మీదే వ్యామోహం ఎక్కువ అని స్పష్టం చేశారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి మత వివాదాలు సృష్టించడం తప్ప పాలనకు పనికిరారని, వారిద్దరు ఈ రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదని మంత్రులుగా అనర్హులని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు కరుణాకర్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇంచార్జ్ తారా నాయక్, మరో చైర్మన్ జైపాల్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు తాండ్ర కాశీనాథ్ రెడ్డి, బాబర్ ఖాన్, శ్యాంసుందర్ రెడ్డి, విశ్వం, శివశంకర్ గౌడ్, చెన్నయ్య, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, రఘు, జగదీశ్వర్, బాలరాజ్ గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, బస్వం, తిరుపతి రెడ్డి, జమ్రూత్ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, సయ్యద్ సాదిక్, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడెం అశోక్, అనసూయ, పిట్టల రజిత, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్**



షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నీరు పేదలకు ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ శీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో తెలిపారు షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో ఇల్లు ఉన్నవారికి ఇంద్రమ్మ ఇండ్లను ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా కట్టుకుంటారని అధికారులను ఆయన ప్రశ్నించారు ఇల్లు లేని వారికే ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే కట్టుకుంటారు తప్ప ఇల్లు ఉన్నవాళ్ళకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా సాధ్యమని ఆయన పంచాయతీ రాజ్ అధి కారులను ప్రశ్నించారు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులు పూరిగుడిసెలో ఉన్నవారు ఇల్లు కూలడానికి ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన అన్నారు ప్రజలు ప్రతిరోజు ఆఫీసులో చుట్టూ తిరిగితే లిస్టులో మా పేరు లేదు నాకు ఇల్లు ఇప్పించండి అని అనేకమంది ప్రజలు తిరుగుతున్న రెండవ లిస్టులో మూడవ లిస్టులో మీ పేరు వస్తుందని కాలయాపన అధికారులు చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీ నాయకులు లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని మరియు ఇల్లు లేని వారికి ప్రభుత్వమే ఇంటి జాగా ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా వృద్ధాప్య పెన్షన్లు.. ఒంటరి మహిళ పెన్షన్స్ మరియు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# దివ్యాంగుల శిబిరానికి అపూర్వ స్పందన




షాద్ నగర్ సాయిరాజా ఫంక్షన్ పాలమూరు ఎంపీ డీకే అరుణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేసిన జిల్లా వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన దివ్యాంగులు, మానసిక వికలాంగుల అవయవ / చలన పరికరముల గుర్తింపు శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో 155 మంది పాల్గొనగా 142 మందిని అర్హులుగా గుర్తించి చలన పరికరములను అందించే జాబితాలో చేర్చారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులు, మానసిక వికలాంగులందరికీ చక్కని భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులు, మానసిక వికలాంగుల సంక్షేమమే లక్ష్యంగా ఎంపీ అరుణమ్మ అధ్వర్యంలో బృహత్తర కార్యక్రమం అని అన్నారు ఎంపీ డీకే. అరుణ సహ కారం, జిల్లా వయో వృద్ధుల సంక్షేమశాఖ, అలి ంకో సంస్థ సౌజన్యంతో పాలమూరు జిల్లాలోని దివ్యాం గులు, మానసిక వికలాంగుల అంగవై కల్యం, ఇతర సమస్యల గుర్తింపునకు వారం రోజులుగా పార్లమెంట్ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. షాద్ నగర్ లో దివ్యాంగుల గుర్తింపునకు ప్రత్యేక శిబిరం చేయడం సంతోషంకరమని, ఇది షాద్నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో శ్రేయస్కరమని అన్నారు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన బాధితులు, దివ్యాంగులు, మానసిక వికలాంగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసిన సుమారు142 మందిని అర్హులుగా గుర్తించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారని పేర్కొన్నారు. అర్హులుగా నిర్ధారణ అయిన వారికి త్వరలో వీల్ చైర్లు, బాటరీ ట్రై సైకిల్స్,చంక కర్రలు, చేతి కర్రలు, టిఎంఎల్ కిట్స్ అందజేయ బడతాయన్నారు. మా సమస్యలు గుర్తించేందుకు మంచి మనసుతో ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయించిన ఎంపీ డీకే. అరుణమ్మకు కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. మా బాధలు గుర్తించి మాకు అవసరమైన పరికరాలు అందించడం సంతోషకరం. ఎంపీ అరుణమ్మ, అలింకో సంస్థ వారి మేలు ఈ జన్మలో మరిచిపోలేము అని దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఉదయ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఇమామ్, బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, నందిగామ వెంకటేష్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, మోహన్ సింగ్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, వంశీకృష్ణ వెంకనోళ్ల వెంకటేష్, అత్తాపురం మహేందర్ రెడ్డి,,మురళి, బోయ శంకర్, బోయ కుర్మయ్య, ఎదిర రాజు, పిట్టల సురేష్, అరవింద్ చారి, మోటే శ్రీనివాస్, ప్రశాంత్, కరెడ్ల నరేందర్ రెడ్డి, కొమరబండ శ్రీశైలం, కుడుముల బాల్ రాజ్, అనిల్ కుమార్ గౌడ్, బోయ అశోక్, వినోద్ నాయక్, విట్యాల నర్సింహా, గంగాధర్, అంజయ్య, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ ను కలుసుకున్న షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు



శంషాబాద్ ఏసీపి ఆఫీస్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయికల్ శ్రీనివాస్, నందిగామ మండల్ నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, కంసాన్పల్లి మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్ ముదిరాజ్, అప్ప రెడ్డి గూడా మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం పాల్గొన్నారు..

## పేదలను దూషిస్తారు. రాజులను పోషిస్తారు

**బిజెపిపై కాంగ్రెస్ కొత్తూరు మహిళా నాయకురాలు నుష్రత్ బేగం ధ్వజం..**

**ఆద్యంతం ఆకట్టుకున్న ప్రసంగం..**



నుష్రత్ బేగం ప్రసంగానికి చప్పట్లు కొట్టిన టిపిసిసి చీఫ్ పేదలను దూషిస్తారు.. రాజులను పోషిస్తారు.. రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తారు.. మహనీయులను తిట్టిపోస్తారు.. ఇలాంటి భారతీయ జనతా పార్టీ పాలనలో సామాన్యుల జీవితం మతవిద్వేషాల నడుమ నలిగిపోతుందని కాంగ్రెస్ కొత్తూరు మండల మహిళా నాయకురాలు నుస్రత్ బేగం మండిపడ్డారు. పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ విధానాలపై ఆమె స్పందిస్తూ తన జీవితాన్ని సర్వస్వం దేశ స్వాతంత్రం కోసం త్యాగం చేసి అకుంఠిత దీక్షతో ముందుకు సాగిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆమె కొనియాడారు. అలాంటి మహాత్ముడిని బ్రిటిష్ దొరలు ఏమీ చేయలేక పోయారు.. కానీ ఆర్ఎస్ఎస్ కు చెందిన వ్యక్తులు మన దేశంలోనే జాతిపితను పొట్టన పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి విషాదంలో కూడా సంబరాలు జరుపుకున్న హీన చరిత్ర ఆర్ఎస్ఎస్ నాయకులకు ఉందన్నారు. దీనిని గమనించిన పండిత్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్ ను నిషేధించిన సంగతి గుర్తు చేశారు. మహనీయులు ఎందరో కష్టపడి మనకు స్వాతంత్రాన్ని తీసుకువస్తే బిజెపి వచ్చిన తర్వాతనే స్వాతంత్రం వచ్చిందంటూ బీజేపీ నాయకురాలు కంగనా రౌనత్ మాట్లాడడం స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను అవమానపరచడమేనని అన్నారు. అలాంటి బీజేపీకి బుద్ధి చెప్పేలా మహనీయుల త్యాగాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. భారతావని గత చరిత్రను, వైభవాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వక్రీకరిస్తున్న బిజెపి ఇప్పుడు కొత్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత, బడుగు వర్గాల కోసం రచించిన రాజ్యాంగాన్ని కూడా మార్చే ప్రయత్నంలో ఉందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించి కుల మతాలకు అతీతంగా ఖండించాలి అన్నారు. ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ముందుకు సాగి బిజెపి దౌర్జన్యాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని, మతసామరస్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె కరతాళ ధ్వనుల మధ్య వివరించడం ఆకట్టుకుంది. ఆమె ప్రసంగాన్ని విన్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లతోపాటు నాయకులందరూ అభినందించారు.. చప్పట్లు కొట్టారు.

## ఘనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన వేడుకలు



అగ్గనూర్ బస్వంకు శు భాకాంక్షలు తెలిపిన టిపిసిసి చీఫ్ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం జన్మదిన సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి..

## భారతీయ జనతా పార్టీ హుడా కాలనీ లో సమావేశం



హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన హుడా కాలనీ లో డివిజన్ కార్యశాల (వర్క్ షాప్) సమావేశం నిర్వహించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ లో బీజేపీ రాష్ట్ర , జిల్లా పార్టీ సూచన మేరకు ప్రియతమ నాయకుడు , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 ఏళ్లు సుపరిపాలన , యోగా దినోత్సవం , డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ , ప్రపంచ పర్యావరణ దినోత్సవం , ఎమర్జెన్సీ డే , మన్ కీ బాత్, మరియు ఇతర విషయాలపై ముందస్తు కార్యాచరణ చేయడం జరిగింది , ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వినయ , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ సీనియర్ నాయకులు దేవానంద్ యాదవ్ , సత్యనారాయణ రాజు , పవన్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ ,డివిజన్ బీజేపీ మహిళా నాయకురాలు నిర్మల ,కార్యదర్శి సుబ్బారావు , రాజు యాదవ్ , డివిజన్ బీజేపీ కార్యవర్గసభ్యులు రాజు గౌడ్ , ప్రభాకర్ రెడ్డి , రాంరెడ్డి , డివిజన్ బిజెపి నాయకులు పాలం శ్రీనివాస్ , నరసింహ యాదవ్ , శ్రీకాంత్ ,పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# కదిలిన రాజ్యాంగ రథం

**- ప్రతి అడుగు అద్భుతం - జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం సూపర్ సక్సెస్**
**- షాద్ నగర్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు అడుగడుగున ఘన స్వాగతం**
**- భారీ ర్యాలీతో ఈడెన్ గార్డెన్‌కు కదిలిన కాంగ్రెస్ బృందం**
**- షాద్ నగర్ లో ఆద్యంతం ఆకట్టుకున్న కార్యక్రమం**
**- బిజెపికి భారీ కౌంటర్లు**

సామాజిక మాధ్యమాలు తెరిస్తే చాలు.. బాపుజీ పై అడ్డగోలు విమర్శలు.. పండిత్ నెహ్రూపై ఆరోపణలు. చివరికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను వదలని ఫేక్ మీడియాలు.. ఇలాంటి దశలో అలాంటి దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతమైంది. గత కొద్ది రోజులుగా గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తిరుగుతూ బాపు ఆశయాలను గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా ఫేక్ మీడియా ద్వారా బిజెపి చేస్తున్న కుతంత్రాలను ప్రజలకు అర్థం చేసి చెప్తున్నారు. ఈ కార్యక్రమానికి మరింత ఊపు తేవడంలో భాగంగా పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో ఇదే కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ రావలసి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేదు. అయితే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నాయకులు అడుగడుగున స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్, కొత్తూరు, నందిగామ ప్రాంతాలలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. షాద్ నగర్ క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న ఆయనను భాజా భజంత్రీలు, బాణ సంచాల మధ్య ర్యాలీగా ఈడెన్ గార్డెన్ కు తీసుకువెళ్లారు. అంతకుముందు పట్టణ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సక్సెస్ అయ్యారనే చెప్పాలి.

**ప్రయోజనం చేకూరుతుందా..?**

నిజానికి ప్రస్తుత పరిస్థితుల్లో స్వాతంత్రం తెచ్చిన మహనీయులను కించపరుస్తున్న సామాజిక మాధ్యమాల పోస్టులు ఫేక్ వీడియోలు మన దేశాన్ని మనం చులకన చేసుకునేలా ఉన్నాయి. ఇది బిజెపి పనా, ఇంకెవరైనా చేస్తున్నారన్నది ఇక్కడ ప్రస్తుతం. కానీ విధానాలను విమర్శించకుండా వారి వ్యక్తిగత జీవితాలను విమర్శించడం, అందులో లేనివి జొప్పించడం విమర్శలకు దారితీస్తున్న అంశం. అయితే ఈ దుష్ప్రచారాలను తప్పని జనాలకు చాటి చెప్పే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం చాలావరకు విజయవంతం అయిందని చెప్పాలి. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చాలా విషయాలు చెప్పారు. అలాగే కొత్తూరు మండలానికి చెందిన ముస్లిం మహిళ నుశ్రత్ బేగం ప్రసంగం ఆకట్టుకుంది. ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ త్యాగాలకు సవాల్ గా మారిన ఇలాంటి వాటిని గట్టిగా చేదించగలిగితేనే పార్టీకి ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన నాయకుల ఉన్నతిని వారి గొప్పతనాన్ని కాపాడుకునే అవకాశం లభిస్తుంది. కాబట్టి ఈ కార్యక్రమాన్ని మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

**బాపూది దేశభక్తి.. బిజెపి ఓ దుష్టశక్తి..**



బిజెపిపై మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ధ్వజం..

దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన బాపూజీది దేశభక్తి.. అలాంటి బాపూజీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్లను విమర్శించే భారతీయ జనతా పార్టీ దేశానికే ఓ దుష్టశక్తి అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు దేశాన్ని ఏలిన భారతీయ జనతా పార్టీ నిరుపేద కోసం ఒక ఇంటిని కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. పదేళ్ల ముందు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళని ఇచ్చిందని, తిరిగి రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఇందిరమ్మ ఇల్లు మళ్లీ తెరపైకి వచ్చిందని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పైన, మహనీయుల పైన దుష్ప్రచారాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకుల కుటీల యత్నాలను తిప్పికొట్టే ఈ కార్యక్రమం గ్రామ గ్రామానికి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక పరిస్థితిని అధిగమించి సమస్యను నివారించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరు బాధ్యతగా అడుగు ముందుకు వేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# బాపూజీని తిడతారు

**- బద్మాష్ గాళ్ళకు సలాం కొడతారు - ఆర్థిక నేరగాళ్లే బిజెపి నేస్తాలు**
**- బాపూ చనిపోతే పండగ చేసుకున్న దరిద్రులు - వీళ్ళ చేష్టలు రామనామానికే అరిష్టం**
**- రాజ్యాంగాన్ని కాపాడుకోకుంటే మనకే నష్టం - బిజెపిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**



షాద్ నగర్ లో విజయవంతమైన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఒంటి మీద చొక్కా లేకుండా దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన మహనీయుడు బాపూజీని సామాజిక మాధ్యమాలలో ఇష్టారాజ్యంగా తిడతారు.. వేల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న ఆర్థిక నేరగాళ్లను సలాం కొట్టి వెనక తిప్పుకుంటారు.. ఈ దరిద్రుల మనకు ధర్మ పరిరక్షణ గురించి చెప్పేది.. వీళ్లా హిందూ జాతిని కాపాడేది.. వీళ్ళ చేష్టలు రామనామానికే అరిష్టం.. వీళ్ల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే మనకే నష్టం.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రస్థాయిలో బిజెపి పై ధ్వజమెత్తారు. జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీని అవమానిస్తూ మాట్లాడే బిజెపి నాయకులకు, ఆర్ఎస్ఎస్ నాయకులకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం ప్రతి కులం, ప్రతి మతం మనదే అని భావించి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని, అలాంటి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రకు బిజెపి తెరతీసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తూ పదవులే అలంకారంగా బిజెపి బతుకుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల కోసం చేసిన పని ఒక్కటి కూడా లేదని ఆయన అన్నారు. పెట్రోలు ధరలు, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు, జీఎస్టీ లను సామాన్యులపై రుద్ది అంబానీ ఆధాని వంటి వాళ్లను పోషించేందుకు నడుము కట్టిందని ఆరోపించారు. భారతదేశం రాజ్యాంగాన్ని కోల్పోయే పరిస్థితిలో ఉందని, దీనిని కలిసికట్టుగా కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా భారత్ జోడు యాత్ర ద్వారా ఈ అంశాన్ని రాహుల్ గాంధీ గట్టిగా ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు. ఆయన ఉన్నంతవరకు రాజ్యాంగాన్ని మార్చడం బిజెపి తరం కాదని స్పష్టం చేశారు. భారతదేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాంగ పరిరక్షణకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారం రాదని తెలిసిన తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీదని, అధికారం కోసం ఎంతటి స్థాయికైనా దిగజారే చరిత్ర మోడీదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను అర్థం చేసుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజల వద్దకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నేతలు కార్యకర్తలపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు

**, తెలుగు వెలుగు జూన్ 10**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండల మన్ మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తిను బండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో



కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్, జంగయ్య, శామలమ్మ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు

**శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



ఆదర్శ్ నగర్ స్థానిక ప్రజలు ఎదోర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ తో కలిసి పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్ గారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలినీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో డివిజన్ లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, నరసింహారెడ్డి, కృష్ణ గౌడ్, సత్యం, నరసింహ, పవన్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ( ప్రధాన కార్యదర్శి) గా నియమితమైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌చజిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చవి. జగదీశ్వర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపటం జరిగింది ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, కృష్ణ పటేల్ గౌడ్, రామచందర్ గౌడ్, మన్నేపల్లి శివ, రవి గౌడ్, శంకర్ గౌడ్, శ్రీకాంత్, సాయి కృష్ణ, సరస్వతి, మాధవి రెడ్డి, రాంబాబు, నవీన్, అశోక్ గౌడ్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## సోనియా నవ్యశ్రీ కు ప్రతిష్టాత్మక అవార్డు




**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ప్రమాణాలు పెంచేందుకు అందించే ప్రతిష్టాత్మక అవార్డు అనపర్తి శ్రీ చైతన్య విద్యార్థి సోనియా నవ్యశ్రీ కి రావడం పట్ల ప్రిన్సిపాల్ రత్నాజీ ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రతిభా అవార్డు,రూ. 20 వేలు నగదు బహుమతి అందుకోవడం జరిగిందని రీజనల్ ఇంచార్జ్ నరేష్ తెలిపారు. తమ పిల్లలు రాష్ట్రస్థాయిలో మంచి మార్కులతో పాటు ప్రతిభ అవార్డు అందుకున్నందుకు డీన్ రాజు సంతోషం వ్యక్తం చేశారు. సోనియా నవ్యశ్రీ పదో తరగతి పరీక్షల్లో 590 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉందని దాంతో పాటు ప్రతిభ అవార్డు సోనియా సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు అరుణ, సత్యనారాయణ రెడ్డి అన్నారు.

## రేపు ఉదయం 10 గంటలకు కాళేశ్వరం కమిషన్ కమిటీ



రేపు ఉదయం 10 గంటలకు కాళేశ్వరం కమిషన్ కమిటీ ముందు కేసీఆర్ గారు హాజరు కానున్నా సందర్భంగా బిఆర్కే భవన్ హైదరాబాద్ కి పార్టీ కార్యకర్తలు , పార్టీ శ్రేణులు , నాయకులు అందరూ రావాల్సిందిగా కోరుచున్నాము .
ఇట్లు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిBRS పార్టీ అధ్యక్షులుగుమ్మడిదల మండలం .

# భారత రాజ్యాంగాన్నీ తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించిన కాంగ్రెస్ పార్టీ

**రాజ్యాంగ పీటికను చేతిలో పట్టే హర్వత మీకు ఉందా - మాకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ ఆదాధ్య దైవం**

**అంబేద్కర్ ను ప్రత్యేక ఎన్నికల్లో రెండు సార్లు ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా - నరేంద్రమోదీ చలవతో ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది**

**ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ పైన చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ బీజేపీ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్,ప్రశాంత్,లక్ష్మీ కాంత్ రెడ్డి,పిట్టల సురేష్,బోయ కుర్మయ్య, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలహాబాద్ కోర్ట్ ఇందిరాగాంధీ పార్లమెంట్ సభ్యత్వాని రద్దు చేసినందుకు, అధికారం మీ చేతిలో ఉందని అప్పట్లో ఎమర్జెన్సీ విధించి అందరినీ జైల్లో వేసిన కాంగ్రెస్ పార్టీ, భారత రాజ్యంగాని ఏవిదంగా గౌరవించింధో చెప్పాలిరాహుల్ గాంధీ రాజ్యాంగ పీటిక ను చేతిలో పట్టుకొని తిరుగుతాడు కదాఅంబేద్కర్ ను ప్రత్యేక్ష ఎన్నికల్లో రెండు సార్లు ఒడగొటీంది అప్పటి ప్రధాని నెహ్రూ ఏ పార్టీకి చెందిన వారని ప్రశ్నిస్తున్నానుబడుగు బలహీన వర్గాల ప్రజలకు ఓటు హక్కు వద్దన్న గాంధీ మీకు బాపూజీ కావచ్చు కాదనను రాజ్యాంగ ముసాదా కమిటీలో అంబేద్కర్ కు చోటు కూడా ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ పెద్దలు కారా అని పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించి ఈ రోజు ఓటు కోసమైనా సరే అన్ని పార్టీల నాయకులు మా ఇంటి ముందుకు వస్తున్నారంటే అది అంబేద్కర్ చలువ కాదా ? గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ లను ఓటు బ్యాంకు గా చూసింది తప్ప,వారి జీవితాల్లో మార్పు ఎందుకు తీసుకురాలేదో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 33 ఏండ్లగా మందకృష్ణ మాదిగ గారు చేస్తున్న ఉద్యమం మీకు కనిపించలేదా ? ఎస్సీలను హక్కున చేర్చుకొని భారత ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్ వచ్చి మాట ఇచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేయించి మాట నిలబెట్టుకున్న మోదీ అప్పటి వరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం మీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ చాలువతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది అని అందరికీ తెలుసని తెలిపారు. ఈ రోజు ఏదో ఎస్సీలకు మాదిగలకు మంత్రులను చేసినం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులారా నరేంద్రమోదీ ప్రధాని కాగానే మొదటి రాష్ట్రపతిని ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతి చేసిన ఘనత నరేంద్రమోదీ నరేంద్ర మోదీ క్యాబినెట్లో 36 మంది ఎస్సీ లు కేంద్రమంత్రులుగా పనిచేశారుబీజేపీ పార్టీలో అధ్యధిక ఎంపీ స్థానాల్లో ఎస్సీలు ఉన్నారు గుర్తుంచుకోండి మీ వీపు మీకు కనబడదు, ప్రజలకు కనిపిస్తాది ప్రగల్భాలు మాని ఇచ్చిన హామీలపైన సోయి పెట్టండి అని హితవు పలికారు..

## షాద్ నగర్ ఆంధ్రజ్యోతి విలేఖరి టంగుటూరు సంజయ్ కుమార్ ను పరామర్శించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆంధ్రజ్యోతి సీనియర్ విలేఖరి సంజయ్ కుమార్ బైక్ ప్రమాదంలో గాయపడడంతో ఆయనను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సంజయ్ కుమార్ ను పరామర్శించడం జరిగింది. ప్రమాదం జరిగిన తిరును అడిగి తెలుసుకోవడం జరిగింది.వారితో పాటు వంశీ కృష్ణ,మల్చలం మురళి,గజ్జల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

భారత రాజ్యాంగాన్నీ తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించిన కాంగ్రెస్ పార్టీ

రాజ్యాంగ పీటికను చేతిలో పట్టే హర్వత మీకు ఉందా

మాకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ ఆదాధ్య దైవం



అంబేద్కర్ ను ప్రత్యేక ఎన్నికల్లో రెండు సార్లు ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ కాదానరేంద్రమోదీ చలవతో ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయిందిఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ పైన చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ బీజేపీ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్,ప్రశాంత్,లక్ష్మీ కాంత్ రెడ్డి,పిట్టల సురేష్,బోయ కుర్మయ్య, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలహాబాద్ కోర్ట్ ఇందిరాగాంధీ పార్లమెంట్ సభ్యత్వాని రద్దు చేసినందుకు, అధికారం మీ చేతిలో ఉందని అప్పట్లో ఎమర్జెన్సీ విధించి అందరినీ జైల్లో వేసిన కాంగ్రెస్ పార్టీ, భారత రాజ్యంగాని ఏవిదంగా గౌరవించింధో చెప్పాలిరాహుల్ గాంధీ రాజ్యాంగ పీటిక ను చేతిలో పట్టుకొని తిరుగుతాడు కదాఅంబేద్కర్ ను ప్రత్యేక్ష ఎన్నికల్లో రెండు సార్లు ఒడగొటీంది అప్పటి ప్రధాని నెహ్రూ ఏ పార్టీకి చెందిన వారని ప్రశ్నిస్తున్నానుబడుగు బలహీన వర్గాల ప్రజలకు ఓటు హక్కు వద్దన్న గాంధీ మీకు బాపూజీ కావచ్చు కాదనను రాజ్యాంగ ముసాదా కమిటీలో అంబేద్కర్ కు చోటు కూడా ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ పెద్దలు కారా అని పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించి ఈ రోజు ఓటు కోసమైనా సరే అన్ని పార్టీల నాయకులు మా ఇంటి ముందుకు వస్తున్నారంటే అది అంబేద్కర్ చలువ కాదా ? గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ లను ఓటు బ్యాంకు గా చూసింది తప్ప,వారి జీవితాల్లో మార్పు ఎందుకు తీసుకురాలేదో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 33 ఏండ్లగా మందకృష్ణ మాదిగ గారు చేస్తున్న ఉద్యమం మీకు కనిపించలేదా ? ఎస్సీలను హక్కున చేర్చుకొని భారత ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్ వచ్చి మాట ఇచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేయించి మాట నిలబెట్టుకున్న మోదీ అప్పటి వరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమం మీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ చాలువతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది అని అందరికీ తెలుసని తెలిపారు. ఈ రోజు ఏదో ఎస్సీలకు మాదిగలకు మంత్రులను చేసినం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులారా నరేంద్రమోదీ ప్రధాని కాగానే మొదటి రాష్ట్రపతిని ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను రాష్ట్రపతి చేసిన ఘనత నరేంద్రమోదీ నరేంద్ర మోదీ క్యాబినెట్లో 36 మంది ఎస్సీ లు కేంద్రమంత్రులుగా పనిచేశారుబీజేపీ పార్టీలో అధ్యధిక ఎంపీ స్థానాల్లో ఎస్సీలు ఉన్నారు గుర్తుంచుకోండి మీ వీపు మీకు కనబడదు, ప్రజలకు కనిపిస్తాది ప్రగల్భాలు మాని ఇచ్చిన హామీలపైన సోయి పెట్టండి అని హితవు పలికారు.

# డ్యూటీ చాటున సాగు లూటీ లంచం

**- కాపాడండి మహా ప్రభో.. అంటూ అధికారుల పరుగులు**

**- మహాప్రభుతో గోడు వెళ్లబోసుకున్న షాద్ నగర్ సబ్ రిజిస్ట్రార్లు**

**- దేం పద్ధతని తలంటిన మహాప్రభు..?**



బదిలీ చేయండి సార్.. వెళ్లిపోతా..ఇలాంటి వార్తలు మస్తు చూసినం.. మేము మారం అంటున్న షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది మమ్మల్ని ఎవరు ఎం చేయలేరనీ "ప్రైవేటుల" ధీమా మా సర్వీసులో ఇలాంటి కథనాలు చాలా చూశాం అంటున్న మొండి ఘటాలు పురుడు పోస్తే లంచం..బొడ్డు కోస్తే లంచం.. అమ్మ పాల కన్నా ముందే పరిచయం ఈ లంచం.. బ్రతకడానికి లంచం ఎదగడానికి లంచం..అంతరాత్మని తాకట్టు పెట్టేది లంచం.. లంచాలు లేనట్టి మంచి ప్రపంచం.. కావాలన్నా గాని ఇవ్వాలి లంచం.. డ్యూటీ చాటున సాగు లూటీ లంచం.. అభివృద్ధిని నట్టేట ముంచేది లంచం..! లంచం గురించి రచయితలు ఈ సమాజానికి గొప్పగా చెప్పారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేంద్రంలో సబ్ స్టేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమ వాసుల భాగోతంపై వరుస కథనాలు ప్రసారం అవుతుంటే కాపాడండి మహాప్రభువు అంటూ ఇద్దరు అధికారులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పరుగులు పెట్టారు. స్థానికంగా ప్రజా ప్రతినిధికి పరిచయం ఉన్న వ్యక్తులను వెంట తీసుకొని ఎలాగైనా గట్టు ఎక్కించాలంటూ ఎమ్మెల్యే ముందు మొర పెట్టుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఒకరైతే బదిలీ చేయండి వెళ్ళిపోతా అంటూ ప్రాధేయ పడుతున్నట్టు సమాచారం. మీరు పద్ధతిగా ఉంటే మీపై ఎవరు ఎందుకు వార్తలు రాస్తారు..? ప్రజలకు సేవలు అందించడంలో చూసి నడుచుకోవాలి ప్రజలతో మంచిగా మసులుకోవాలి అనవసరమైన ఆశలకు పోతే ఒక్కోసారి ఇబ్బందులు ఎదురవుతాయని ముందు మీరు మారండి అంటూ సదరు ప్రజా ప్రతినిధి సున్నితంగా తలంటినట్టు సమాచారం. షాద్ నగర్, ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల వ్యవహారంపై కథనాలు వెలువడుతుండడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే చర్చ కొనసాగుతుంది. ప్రజలు ఈ అక్రమాలను ధృవీకరిస్తున్నారు ప్రతి ఒక్కరూ బాధితులే. ఈ కార్యాలయం గడపలు తొక్కిన వాళ్ళు అందరూ ఇప్పుడు వాస్తవాలను వివరిస్తున్నారు. లంచాలు తీసుకుంటే అక్కడే నిలదీయండి వారి అంతు తేలుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఓ సభలో సెలవిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు నిబద్దతగా ఉండాలన్నది ఆయన కృత నిశ్చయం. మరి లంచాలు లేనట్టి మంచి సమాజాన్ని స్థానిక అధికారులు ప్రజలకు కొత్తగా పరిచయం చేస్తారా లేదా అన్నది చూడాలి.. ప్రైవేటుతో కాలం నిలదీస్తున్న అధికారులు కార్యాలయంలో పెత్తనం అంతా వాళ్ళదే.. ఉదయం నుండి సాయంత్రం దాకా జరిగే తతంగంలో వీరిది కీలకపాత్ర. ప్రతి డాక్యుమెంట్ కు వచ్చే ప్రతి పైసా సాయంత్రం డాక్యుమెంట్ రైటర్ల వద్ద దర్జాగా వసూలు చేసి స్వామికి మొక్కులు చెల్లించుకున్నట్లు ఉంటుంది ఈ మొండిఘటాల వాలకం.. ఇక వాస్తవంలోకి వెళితే

**అంతేకదా..!**

షాద్ నగర్, ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ప్రభుత్వం తీసుకోచ్చిన కొత్త స్లాట్ విధానం సరిగా అమలు అవుతుందా? 15 నిముషాల్లో రిజిస్ట్రేషన్ దస్తావేజు వాపసు కొనసాగుతుందా? అంటే లెదు అనే చెప్పాలి ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహించిన స్లాట్ విధానాని మన అధికారులు తుంగలో తొక్కుతున్నారు. వీళ్లకి ఎ దస్తావేజు ఎలా వసూల్ చేయాలో? వాటిపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వం స్లాట్ విధానం అర్ధం ఏమిటో దాని పరమార్ధం ఏమిటో వీళ్ళకే తెలియాలి. వీళ్ళ వల్ల ప్రభుత్వానికి చేడ్డ పేరు వస్తున్నది అని తెల్సిన ఎం చేయలేని పరిస్థిదా లెదా ధీమానా..? ఈసి ఎంత సమయంలో ఇవ్వాలి? ఒక ఈసికీ ప్రభుత్వం నిర్ణయంచిన ధర ఎంత? ఎంత వసూల్ చేస్తున్నారు..? ఒక సిసికీ ధర ఎంత? ఎంత వసూల్ చేస్తున్నారు..? స్టాంప్ లు అమ్మకం లేకుండా బయట స్టాంప్ వెండర్లను ఫ్రాకలింగ్ చేయకుండా బయట లైసన్స్ హెూల్డర్లని ప్రోత్సహిస్తూ వచ్చిన కస్టమర్లను దండుకుంటూ ఇలా ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కాకుండా వీళ్ళ స్వంత రేట్లను అమలు చేస్తున్న ఏకైక శాఖ సబ్ రిజిష్టర్ కార్యాలయాలు కాబోలు. ఇంత జరుగుతున్న పై అధికారులు ఎందుకు పట్టించుకోవడం లెదు? ఇప్పటికే అర్ధం అయి ఉంటది ఎంత అవినీతి జరుగుతుందో..?

**మేమింతే**

షాద్ నగర్ -ఫరుఖ్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై రోజుకో కథనం వెలువడుతున్న మేమింతే మేము మారం అంటూ మా దందాలు మాకె అంటూ వ్యక్తిగత ప్రయివేటు సిబ్బంది నియమించుకొని మామూళ్లు యధావిధిగా కొనసాగుతున్నారు. కానీ ఇంత చెప్పినా ఇంత వెలుగులోకి వచ్చినా వీరి మామూళ్ళ పర్వం ఆగట్లేదు మరి. వీరికి అభయం ఎవరు ఇస్తున్నారు? లేక మమ్మల్ని ఎవరు ఎం చేయలేరన్న ధీమా? లేదా పై అధికారులను జో కొడుతున్నారా? అనే ప్రశ్నలకి అవును అనే సమాధానం వ్యక్తం అవుతున్నది. ఒక స్టాంప్ ల లైసన్స్ ల లీడర్ కానీ లీడర్ ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ అడుగులకు మడుగులు వత్తె దళారి అప్పుడు గత ప్రభుత్వం నేనే ఇపుడు కూడా నేనే అంటున్నా దళారులు కొందరు మేము చూసుకుంటాము మేము మాట్లాడతాము అంటూ మేకపోతు గాంబిర్యాలను వలుకబోస్తున్నారు. ఎ పార్టీ అధికారంలో ఉంటే కండువా వేసుకోవడం ఏ కండువాకీ ఆ వేషం వేస్తూన్న వారు ఎంత చెబితే అంత అన్నట్టు రాయబారాలకి వెళ్తున్నారు. కోట్లల్లో లక్షల్లో ఉండే ఆస్తుల కొనుగోలు అమ్మకాలు చేసేటపుడు చాలా జాగ్రత్తగా దస్తావేజులు రాయాలి.. అప్పట్లో లైసన్స్ లు ఉన్నపుడు అనుభవ%శీ% కల్గిన వారు ఉండే కానీ ఇపుడు లైసన్స్ లేనందున అఆలు రానివారు కూడా దస్తావేజు లేఖర్లు. ఇలా ఒక ఎత్తు వీళ్ళ కోణంలో ప్రభుత్వం వీళ్ళ లైసన్స్ లు ఒక దశలో పునరుద్దరిస్తే ప్రభుత్వానికి రాబడి మరియు కొనుగోలు దారుడుకి అమ్మకం దారుడుకీ ఒక మంచి వ్యవస్థను కూడా ఏర్పాటు చేసినవారు అవుతారు. ప్రభుత్వం కూడా దస్తావేజుల లేఖర్ల లైసెన్స్ ల కోసం కూడా ఆలోచన చేయాలి అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార ఎమ్మెల్యే కానీ పై అధికారులు కానీ ఏసీబి వాళ్ళు పట్టించుకొని వీళ్ళపై ఎలాంటి చర్యలు తీసుకొంటారో అని జనాలు ఎదురు చూస్తున్నారు..

## ట్రైబల్ మ్యూజియం ప్రారంభవేడుకలో ఎమ్మెల్యే జారె




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

హైదరాబాద్ గిరిజన భవన్ లో మంత్రులు సీతక్క, శాసనసభ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ చందర్ నాయక్‌తో కలిసి నూతన ట్రైబల్ మ్యూజిఎం ప్రారంభవేడుకలలో అశ్వరా వుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. గిరిజన భవన్ లో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశ్కెలిని పరిరక్షించడానికి, సంక్షేమ కార్యక్రమాలను అందించడానికి నిర్మించిన గిరిజన భవనంలో మ్యూజియాలు, శిక్షణా కేంద్రాలు, సమావేశ మందిరాల ప్రారంభించటం జరిగిందని, హైదరాబాద్‌లో గిరిజనుల సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు గాను ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్‌లను నిర్మించారు. ఇవేకాక గిరిజన సంస్కృతి ఉన్న 10 గిరిజన జాతుల దేవాలయాలను నిర్మిస్తున్నారు. ఇందులో లంబాడ, ఎరుకల, కొండరెడ్డి, చెంచు, తోటి, కోలామ్, కోయ, నాయక్ పోడు, పర్ధాన్, గోండు జాతుల దేవాలయాలను గుడిసెల రూపంలో ఏర్పాటు చేశారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్,ట్రైబల్ మినిస్టర్,ట్రైబల్ ఎంపీ, ట్రైబల్ ఎమ్మెల్యేలు, ఎంఎల్సీ లు చైర్మన్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం తెలంగాణ శాసన సభ ఉప సభాపతిగా నియమితుల్కెన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్‌కి ఎమ్మెల్యే జారె పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మ కమల వికాసం..!

**- ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతులు**



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 10**

ఝరాసంగం: హిమాలయ పర్వతాలు, శీతల ప్రదేశాలలో సంవత్సరానికి ఒకే ఒక్కసారి వికసించే అరుదైన బ్రహ్మ కమల పుష్పం మంగళవారం రాత్రి వేళల్లో వికసించింది. బ్రహ్మ కమలానికి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహరాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు మహా మంగళారతి కార్యక్రమం నిర్వహించారు. దత్తాత్రేయ స్వామివారి పాదాలు, జ్యోతిర్లింగాల మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. ఆశ్రమ పరిసరాలు బ్రహ్మ కమల వికాసంతో సుగంధపు వాసనతో వెదజల్లింది. పౌర్ణమి రోజున బ్రహ్మ కమల వికాసం ఎంతో ఆనందదాయకమని పీఠాధిపతులు అన్నారు.

## ఆన్ లైన్ రమ్మీ గేమ్‌లకు బానిసై అప్పుల బాధతో ఉరేసుకుని వ్యక్తి మృతి

తెలుగు వెలుగు జూన్ 10



అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి కి చెందిన బండి రామ మైసూరారెడ్డి (43) వ్యాపారం చేస్తూ ఉండేవాడు. ఆన్ లైన్ రమ్మీ గేమ్ లకు బానిసై, అప్పుల పాలయ్యి జీవితం మీద విరక్తి చెంది శంకర్‌పల్లిలోని విష్ణు లాడ్జిలో ఫ్యానుకు ఉరేసుకుని మంగళవారం మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మల్లికా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## టెస్లా కారు, ఎలాన్ మస్క్‌పై డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు..




ఎలాన్ మస్క్‌తో విభేదాల వేళ డొనాల్డ్ ట్రంప్ నుంచి ఆసక్తికర వ్యాఖ్యలుటెస్లా కారును వదిలే ప్రసక్తే లేదు, అందులో చక్కర్లు కొడతానన్న ట్రంప్‌వైట్‌హౌస్‌లో స్టార్‌లింక్ సేవలు కొనసాగుతాయి, అదో మంచి సర్వీస్ అని ప్రశంసఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ల మధ్య కొంతకాలంగా మాటల యుద్ధం నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వివాదానికి తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. తాజాగా విలేకరుల సమావేశంలో ట్రంప్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. మస్క్‌కు చెందిన టెస్లా కారును తాను వదులుకోబోనని, స్టార్‌లింక్ సేవలను కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ట్రంప్, మస్క్‌ల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో, మస్క్ కంపెనీ అయిన టెస్లా నుంచి ట్రంప్ కొనుగోలు చేసిన కారును ఇకపై ఉపయోగించబోరనే ప్రచారం ఊపందుకుంది. ఈ ప్రచారంపై విలేకరులు ప్రశ్నించగా, ట్రంప్ బదులిస్తూ, "అలాంటిదేమీ లేదు. నేను ఆ కారులో చక్కర్లు కొడతాను" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, వైట్‌హౌస్‌లో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసే ఆలోచన కూడా తనకు లేదని ట్రంప్ స్పష్టం చేశారు. స్టార్‌లింక్ మంచి సేవలను అందిస్తోందని ఆయన ప్రశంసించారు. ఎలాన్ మస్క్‌తో మాట్లాడాలనుకుంటున్నారా అని మరో విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ, "నేను అతడి స్థానంలో ఉంటే, మాట్లాడాలనే అనుకునేవాడిని. బహుశా అతడు కూడా అదే అనుకుంటుండవచ్చు. ఈ విషయం అతడినే అడగాలి. అతనికి నా అభినందనలు" అని అన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియోను ఓ నెటిజన్ 'ఎక్స్'లో పోస్ట్ చేయగా, దానికి ఎలాన్ మస్క్ హార్ట్ ఎమోజీతో ప్రతిస్పందించడం గమనార్హం.

## యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!: నారా లోకేశ్




విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు ప్రపంచ రికార్డు లక్ష్యం5 లక్షల మందితో యోగా కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

**పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు**

ఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. "ప్రజలను వాహనాలనుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.

**అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణ**

రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18 అదనపు లోకేషన్లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.కార్యక్రమ నిర్వహణ కోసం 2 వేల మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారిని ముందురోజు రాత్రే ఏయూ గ్రౌండ్స్‌కు రప్పిస్తామని కృష్ణబాబు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్‌లను, 1400 బయో టాయిలెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. హాజరయ్యేవారందరికీ మ్యాట్లు, టీషర్టులు ఆయా కంపార్ట్‌మెంట్ల వద్దే అందిస్తామని పేర్కొన్నారు. విశాఖతో పాటు పరిసర జిల్లాల నుంచి ప్రజల కోసం 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధం చేశామని, సచివాలయ ఉద్యోగులకు ప్రజల సురక్షిత రవాణా బాధ్యతలు అప్పగించామని ఆయన వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. హరీంద్రప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలు

- షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ లక్ష్మీనారాయణ
- ఫరూక్ నగర్ ఏరియాలో పోలీసుల నాకాబంది
- షాద్ నగర్ ఏసిపితో సహా 74 మంది పోలీసు సిబ్బందితో తనిఖీలు
- నిషేధిత గుట్కాలు, ఓపెన్ బూజింగ్, బెల్ట్ షాపులు, డ్రైవింగ్ లైసెన్సులు, నంబర్ లేని వాహనాల సంఘటనలపై కేసు నమోదు
- ఫరుక్ నగర్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలపై జల్లెడ పట్టిన పోలీసులు
- పలు లాడ్జిలలో పోలీసుల ముమ్మర తనిఖీలు



షాద్ నగర్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం నుండి పొద్దుపోయే వరకు పట్టణంలోని ఫరూక్ నగర్ ఏరియా రైతు కాలనీ మినీ చౌరస్తా వద్ద నాకాబంది నిర్వహించారు. సైబరాబాద్ కమిషనర్ మహంతి, శంషాబాద్ డిసిపి రాజేష్ ఆదేశాల మేరకు నాకాబంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ మీడియాకు తెలిపారు. మొత్తం నాకాబందీలో ఏసీపీతో సహా పట్టణ సిఐ విజయ్ కుమార్ మరో 74 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో నలుగురు సిఐలు 10 మంది ఎస్ఐలు 60 మంది కానిస్టేబుళ్లు అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు, ఎస్ఓటి సిబ్బంది నాకాబంది వివిధ తనిఖీ కార్యక్రమాలలో పాల్గొనారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎస్ లక్ష్మీనారాయణ మీడియాతో తెలిపిన వివరాల ప్రకారం.. మూడు గుట్కా కేసులు, ఒక ఎక్సైజ్ కేస్, బూజింగ్ ( బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం), లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు ఐదు కేసులు, హెల్మెట్ లేకుండా 12 మంది ప్రయాణించిన సంఘటనలో పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా లాడ్జిలలో కూడా ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని వీటిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ లక్ష్మీనారాయణ మీడియాతో అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు శాఖతో పాటు ట్రాఫిక్ మరియు ఎస్వోటీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు..

# సత్తుపల్లి డిపోనుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సర్వీస్‌లు

### కరపత్రం ఆవిష్కరించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, సిఐ నాగరాజు



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రా లోని అయిదు పుణ్యక్షేత్రాలకు బస్ సర్వీస్ సౌకర్యం కల్పించామని, ఈ సర్వీస్ ఈ నెల 27 నే ప్రారంభం అవుతుందని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం అశ్వారావుపేట బస్ స్టాండ్‌లో ఈ సర్వీస్ కు చెందిన ప్రచార కరపత్రాలను స్థానిక సీఐ నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ సత్తుపల్లి డిపో నుండి 5 పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక డీలక్స్ బస్సు ను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సర్వీస్ ఈ నెల 27 శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు సత్తుపల్లి నుండి బయలుదేరి ఐదు పుణ్యక్షేత్రాలను దర్శింప చేసుకుని అదే రోజు రాత్రి 10 గంటలకు తిరిగి సత్తుపల్లి చేరుకుంటుందని అన్నారు. ముందుగా సత్తుపల్లి నుండి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం మండలం లోని మద్ది ఆంజనే యస్వామి ఆలయం, తరువాత ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయం, కోనసీమ తిరుపతిగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తో పాటు పెనుగొండ లోని కన్యకా పరమేశ్వర మాత ఆలయం, చిన్న తిరుపతిగా పేరుందిన దివ్య పుణ్యక్షేత్రం ద్వారక తిరుమల పుణ్యక్షేత్రాలను దర్శింప చేయనున్నట్లు ఆమె వివరించారు. ఈ ఐదు పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు డీలక్స్ బస్సు చార్జీ పెద్దలకు రూ. 1000లు, పిల్లలకు రూ.500 లు రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె ప్రకటించారు. దేవాలయాలలోని ఇతర టికెట్ లు మరియు ఇతర ఖర్చులు భక్తులే భరించాలి అని ఆమె అన్నారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, కంట్రోలర్ ఎన్‌వీఎస్ రావు, రిటైర్డ్ డ్రైవర్ కేవీ రావు( కంభంపాటి వెంకటేశ్వరరావు) లు పాల్గొన్నారు.

# కావిడగుండ్లలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం





తెలుగు వెలుగు ప్రతినిధి, (అశ్వారావుపేట

మండలం లోని కావడిగుండ్ల గ్రామంలోని మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డాక్టర్ జంబమ్మ మాట్లాడుతూ సూచించిన పంటలలో సూక్ష్మ నీటి పారుదల బిందు సేద్యము పాటించి రైతు సోదరులు పంట సాగులో నీటి ఆదాను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూచించిన అంశాలు రైతు సోదరులందరూ వాన కాలంలో సాగు చేసేటువంటి పంటలలో పాటించటం వలన సుస్థిర వ్యవసాయం చేయవచ్చని తెలిపారు. భూసార పరీక్ష అనుసారంగా ఎరువు యాజమాన్యం చేపట్టాలని తెలియజేశారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ సిఫారసు చేసిన మేరకు యూరియాని వాడటం వల్ల ఖర్చు తగ్గించడమే కాకుండా నేలలోని సూక్ష్మజీవులను రక్షించు కోగలరని తద్వారా వాతా వరణంలోని నత్రజని స్థిరీకరించే అవకాశం ఉందని తెలిపారు. రైతు సోదరులు పచ్చిరొట్ట పైర్లను సాగు చేసి పంటల్లో కలియదున్ని సేంద్రీయ కర్బన శాతం పెంచాలని తెలిపారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు వానాకాలం పంట సాగుకు అవసరమయ్యే విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదులు భద్రపరచుకోవలని తెలియజేశారు. వ్యవసాయ శాఖ నుండి రాయితీల గురించి వివరించారు. ఉద్యాన విస్తరణ అధికారి ఈశ్వర్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ నుండి లభ్యమయ్యే రాయితీల గురించి వివరించారు. ముఖ్యంగా బిందు సేద్యం, పండ్ల సాగుకు సంబంధించిన రాయితీల గురించి చెప్పారు. ఈ కార్యక్ర మంలో భాగంగా మాజీ సర్పంచ్ శ్రీమతి భూలక్ష్మి రైతులందరూ శాస్త్రవేత్తలు చెప్పినటు వంటి ముఖ్యమైన సూచనలను పాటించి రాబోయే వాన కాలంలో పంట సవ్యంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోతీలాల్, పంచాయతీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరం అన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం



**తెలుగు వెలుగు న్యూస్ 10.** వేములవాడ పార్టీలకు అతీతంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని గౌరవ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.నేడు వారి నివాస క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయగా నేడు ఆ చెక్కును లబ్ధిదారునికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో రూలర్ కాంగ్రెస్ అధ్యక్షుడు వకలభరణం శ్రీనివాస్ వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ గుడిసె శంకర్ కొట్టే గంగాసాగర్ గుడిసె రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం 11-6-2025



# అమవీరునికి ఘన నివాళులు..

### భౌతికకాయాన్ని భుజాన వేసుకుని తుది వీడ్కోలు పలికిన ముఖ్యమంత్రి విష్ణు సాయి






**చర్ల, జూన్ 10**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలోని కొంటలో నక్సలైట్లు జరిపిన ఐఇడి పేలుడులో అమరవీరుడు అయిన ఏ ఎస్ పీ ఆకాష్ రావు గిర్పుంజేకు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఈరోజు భావోద్వేగ నివాళులర్పించి, ఆయనకు తుది వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి సాయి మనాలోని నాల్గవ వ బెటాలియన్ ఛత్తీస్‌గఢ్ సాయుధ దళ ప్రాంగణానికి చేరుకుని, అమరవీరునికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. ఆయన భౌతికకాయాన్ని భుజాన వేసుకుని గౌరవప్రదమైన వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి సాయి అమరవీరుడు గిర్పుంజే కుటుంబ సభ్యులను కలుసుకుని, ఈ క్లిష్ట సమయంలో వారికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి, ఓదార్చారు. అమరవీరుడు ఏ ఎస్ %జూవవ% ఆకాష్ రావు గిర్పుంజే తన విధి పట్ల అజేయమైన ధైర్యం, విధేయత మరియు అంకితభావాన్ని ప్రదర్శించడం ద్వారా అత్యున్నత త్యాగం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. మేము అతని పట్ల గర్విస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ప్రభుత్వం అతని కుటుంబంతో భుజం భుజం కలిపి నిలుస్తుంది. భద్రతా దళాల నిరంతర విజయవంతమైన చర్యల కారణంగా నక్సలైట్లు నిరాశకు గురవుతున్నారని ముఖ్యమంత్రి సాయి అన్నారు. ఈ సవాలును ఎదుర్కోవడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. అమరవీరుడు గిర్పుంజే ధైర్యం మరియు దేశభక్తి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో పాటు, అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ రమణ్ సింగ్, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, ఉప ముఖ్యమంత్రి అరుణ్ సా, అటవీ మంత్రి కేదార్ కశ్యప్, మహిళా, శిశు అభివృద్ధి మంత్రి లక్ష్మీ రాజ్‌వాడే, ఎమ్మెల్యే పురందర్ మిశ్రా, హోం శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పింగువా, పోలీసు డైరెక్టర్ జనరల్ అరుణ్ దేవ్ గౌతమ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి సుబోధ్ కుమార్ సింగ్, అమరవీరుడి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో సామాన్య పౌరులు పాల్గొన్నారు.

# నేషనల్ పార్క్ ఎన్కౌంటర్ మావోయిస్టులు గుర్తింపు

**చర్ల, జూన్ 10**



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ నేషనల్ పార్క్ ప్రాంతంలోని అడవుల్లో పోలీసులకు మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో సి పీ ఐ (మావోయిస్ట్) కు పెద్ద దెబ్బ తగిలి, కేంద్ర కమిటీ సభ్యుడు సి సి ఏం గౌతమ్ అలియాస్ సుధాకర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎస్ జెడ్ సి భాస్కర్ రావులను డి ఆర్ జి , ఎస్ టి ఎఫ్ మరియు కోబ్రా సంయుక్త బృందాలు హతమార్చడం గమనార్హం. ఈ ప్రాంతంలో సీనియర్ మావోయిస్టు కార్యకర్తలు ఉన్నట్లు అందిన నిర్దిష్ట నిఘా ఆధారంగా, జూన్ ఐదు 2025న, డి ఆర్ జి బీజాపూర్, డి ఆర్ జి దంతెవాడ, ఎస్ టి ఎఫ్ మరియు కోబ్రా 210, 202, 201, 206 సంయుక్త బృందం నేషనల్ పార్క్ ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహించింది. విశ్వసనీయ నిఘా వర్గాల సమాచారం ప్రకారం కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్, భాస్కర్ రావు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు మరికొందరు సాయుధ మావోయిస్టులు ఆ ప్రాంతంలో ఉన్నారని నిర్ధారించారు. మావోయిస్టులపై ప్రారంభించిన ఆపరేషన్‌లో సి పీ ఐ (మావోయిస్ట్)కి చెందిన సి సి ఏం గౌతమ్ అలియాస్ సుధాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన ఎస్ జెడ్ సి భాస్కర్ రావు, ఏ సి ఏం రైనీ సహా ఏడుగురి మావోయిస్టుల మృతదేహాలు, ఆటోమేటిక్ ఆయుధాలు, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రి నక్సల్ సామగ్రి సంఘటనా స్థలం నుండి లభించాయి. శోధన ఆపరేషన్ సమయంలో ఈ క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు: ఏ కె -47 రైఫిల్స్ - రెండు , .303 రైఫిల్ - ఒకటి , బి ఎల్ ఆర్ లాంచర్ - రెండు , 315 బోర్ రైఫిల్ - ఒకరు , 12 బోర్ దేశీ కట్టా - ఒకటి , మరియు పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రి ని స్వాధీనం చేసుకున్నారు .2024 జనవరి ఒకటి నుండి బీజాపూర్‌లో మావోయిస్టులతో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 184 మంది మావోయిస్టులు మరణించారు. భద్రతా దళాలు నిరంతరం తీసుకుంటున్న ప్రభావవంతమైన చర్యలు మరియు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం ద్వారా ప్రభావితమై, ఒకే మావోయిస్టు సంఘటనలో పాల్గొన్న 749 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు మరియు 416 మంది మావోయిస్టులు లొంగిపోయారు. జగ్దల్పూర్ బస్తర్ రేంజ్‌లోని బస్తర్ రేంజ్‌లోని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ - శ్రీ సుందర్‌రాజ్ పి., డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, దంతేవాడ రేంజ్, దంతేవాడ - శ్రీ కమలోచన్ కశ్యప్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సి ఆర్ పీ ఎఫ్ - శ్రీ దేవేంద్ర సింగ్ నేగి, బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ - డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్, ఎస్‌టిఎఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ - శ్రీ త్రిలోక్ బస్నాల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, దంతేవాడ - శ్రీ గౌరవ్ రాయ్ నేషనల్ పార్క్ ప్రాంతంలో నిర్వహించిన ఆపరేషన్‌కు సంబంధించి సమాచారం ఇస్తూ, - ఛత్తీస్‌గఢ్‌లోని నేషనల్ పార్క్ ప్రాంతంలో భద్రతా దళాలు ఉమ్మడిగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ప్రారంభించాయని ఐ

**ఈ ఆపరేషన్ యొక్క ప్రధాన లక్ష్యాలు:**

దుర్బల ప్రాంతాలలో కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడం, మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో స్థానిక జనాభాకు సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి రాష్ట్ర అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం మరియు మావోయిస్టు సాయుధ దళాలు మొత్తం పర్యావరణ వ్యవస్థపై ప్రభావవంతమైన చర్యను ప్రారంభించడం. ఫలితంగా, భద్రతా దళాలు మావోయిస్టు నిర్మాణాలపై భారీ నష్టాన్ని కలిగించాయి, తద్వారా వారి ప్రభావ ప్రాంతాలను గణనీయంగా బలహీనపరిచాయి.

**నేషనల్ పార్క్ ఏరియా...**

ఇది దట్టమైన అడవులతో కూడిన చాలా కష్టతరమైన మరియు కఠినమైన భూభాగం, ఇది మావోయిస్టు సాయుధ దళాలు మరియు అగ్ర నాయకత్వానికి సురక్షితమైన స్వర్గధామం మరియు ఆశ్రయంగా పనిచేస్తుంది. జిల్లాలో భద్రతా శిబిరాల ఏర్పాటు మరియు నిరంతర మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల కారణంగా, మావోయిస్టులు భారీ నష్టాలను చవిచూశారు. విశ్వసనీయ నిఘా సమాచారం ప్రకారం కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్ అలియాస్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్, భాస్కర్ రావు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు మరియు మరికొందరు సాయుధ మావోయిస్టు కార్యకర్తలు ఈ ప్రాంతంలో ఉన్నట్లు నిర్ధారించారు. ఈ సమాచారం ఆధారంగా, మావోయిస్టులపై సమర్థవంతమైన చర్య కోసం ఉమ్మడి బృందం 05 జూన్ 2025న బయలుదేరింది. శోధన ఆపరేషన్ సమయంలో జూన్ ఐదు ఉదయం, మావోయిస్టులు భద్రతా దళాలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ప్రతీకారంగా, నిషేధిత సి పీ ఐ (మావోయిస్ట్) సంస్థకు వ్యతిరేకంగా భద్రతా దళాలు ధైర్యంగా సమర్థవంతంగా స్పందించాయి. ఫలితంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో, భద్రతా దళాలు సి సి ఏం గౌతమ్ అలియాస్ సుధాకర్ మృతదేహాన్ని మరియు ఒక ఏ కె -47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నాయి. గౌతమ్ అతను అనేక మంది అమాయక గిరిజన పౌరుల మరణానికి మరియు భద్రతా దళాల సిబ్బంది బలిదానానికి దారితీసిన అనేక హింసాత్మక సంఘటనలకు కారణమయ్యాడు. అదనంగా, మావోయిస్టు సైద్ధాంతిక శిక్షణ కమిటీ (రేపోస్ ) ఇన్‌ఛార్జ్‌గా ఉండటంతో, గౌతమ్ హింసాత్మక మరియు దేశ వ్యతిరేక భావజాలం ద్వారా యువతను తప్పుదారి పట్టించడంలో కూడా చురుకుగా ఉన్నాడు. జూన్ ఆరు న మావోయిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ జెడ్ సి భాస్కర్ రావుతో సహా నలుగురు మావోయిస్టులు మరణించారు. జూన్ ఏడు న, ఇద్దరు మంది మావోయిస్టులు మరణించారు. సంఘటనా స్థలాన్ని శోధించగా, ఒక ఏ కె -47 రైఫిల్, ఒక -.303 రైఫిల్, ఒక -315 బోర్ రైఫిల్, రెండు %-% బి జి ఎల్ లాంచర్, ఒక -12 బోర్ దేశీ కట్టా, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రి మరియు నక్సల్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరణించిన మావోయిస్టులలో ఐదుగురిని మావోయిస్టుల గుర్తింపు పూర్తయింది, మిగిలిన మావోయిస్టుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుంది . ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బస్తర్ రేంజ్ శ్రీ సుందర్ రాజ్ పి. 2024 సంవత్సరంలో నక్సల్ వ్యతిరేక ప్రచారంలో సాధించిన ఆధిక్యాన్ని కొనసాగిస్తూ, 2025 సంవత్సరంలో కూడా, నిషేధిత మరియు చట్టవిరుద్ధమైన సి పీ ఐ మావోయిస్టు సంస్థకు వ్యతిరేకంగా బస్తర్ డివిజన్ కింద భద్రతా దళాలు నిర్వహించిన ప్రభావవంతమైన నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల ఫలితంగా, గత 17 నెలల్లో మొత్తం 409 హార్డ్‌కోర్ మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పబడింది. ప్రభుత్వ ఉద్దేశ్యం మరియు ప్రజల కోరికల ప్రకారం, పోలీసు ప్రధాన కార్యాలయం మార్గదర్శకత్వంలో, డి ఆర్ జి / ఎస్ టి ఎఫ్ / కోబ్రా / సి ఆర్ పీ ఎఫ్ / బి ఎస్ ఎఫ్ / ఐటీబీపీ / సి ఏ ఎఫ్ / బస్తర్ ఫైటర్లు బస్తర్ రేంజ్‌లో మోహరించబడిన అన్ని ఇతర భద్రతా దళ సభ్యులు బస్తర్ ప్రాంతం యొక్క శాంతి, భద్రత మరియు అభివృద్ధి కోసం బలమైన నైతికత మరియు స్పష్టమైన లక్ష్యంతో అంకితభావంతో పనిచేస్తున్నారు.

## మావోయిస్టు లొంగుబాటు




**చర్ల, జూన్ 10**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో కొండెగావ్ లో మంగళవారం కొండగావ్‌లోని సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ శంకర్ లాల్ బాఘేల్ (ఐ.పి.ఎస్.) ముందు కొండగావ్‌లోని పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నక్సలైట్ సుకలు రామ్ నాగ్ లొంగిపోయాడు. నక్సలైట్ సుకలు రామ్ నాగ్ నక్సలైట్ సంస్థలో చురుకుగా పనిచేస్తున్నాడు .అతనికి వెంటనే రూ. 50 వేల ప్రోత్సాహక మొత్తాన్ని అందించారు. దీనితో పాటు, ప్రభుత్వ పునరావాస విధానం కింద ఇతర సౌకర్యాలను అందించడానికి సీనియర్ కార్యాలయం నుండి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. కొండగావ్‌లోని అదనపు పోలీసు సూపరింటెండెంట్ కౌశలేంద్ర దేవ్ పటేల్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సతీష్ భార్గవ, ఇతర అధికారులు ఉద్యోగులు లొంగిపోయే సమయంలో ఉన్నారు. 14.02.2018న, తుమ్డివాల్ గ్రామ నివాసి కటియారామ్ నాగ్, పబ్లిక్ కోర్టు నిర్వహించి పోలీసు ఇన్ఫార్మర్ అని ఆరోపించబడి, కొట్టబడి, చంపేస్తామని బెదిరించారు. అతని ఇంటి నుండి ఆవు, ఎద్దు, పాత్రలు, బట్టలు, మేక, కోడి, కోడి ఇతర రోజువారీ వినియోగ వస్తువులు సహా సుమారు రూ. 350000 విలువైన వస్తువులను దోచుకున్న సంఘటనలో అతను పాల్గొన్నాడు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, బస్తర్ రేంజ్ జగదల్పూర్ సుందర్‌రాజ్ పి (ఐపిఎస్) అమిత్ తుకారాం కాంబ్లే, ఉత్తర బస్తర్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కాంకేర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కొండగావ్ వైఓ అక్షయ్ కుమార్ (ఐపిఎస్) సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఆప్స్, కొండగావ్) రూపేష్ కుమార్ దండే నాయకత్వంలో కొండగావ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఆప్స్) సతీష్ భార్గవ పర్యవేక్షణలో, ఈ యూనిట్ కింద నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు నిరంతరం జరుగుతున్నాయి . ఎప్పటికప్పుడు, భద్రతా దళాలు నక్సల్ ప్రభావిత గ్రామాల్లో పౌర కార్యాచరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి .ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానం ద్వారా అందించబడిన సౌకర్యాలు ప్రయోజనాల గురించి బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు మొదలైన వాటి ద్వారా తెలియజేయబడుతున్నాయి. దీని ఫలితంగా నక్సలైట్లు స్వయంగా ముందుకు వచ్చి ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సమాజంలోని జన జీవనం స్రవంతిలో చేరడం ద్వారా తమ జీవితాలను గడపడానికి పోలీసు సూపరింటెండెంట్ ముందు లొంగిపోతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండసురేఖ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**అర్చకులకు సంక్షేమ నిధి ట్రస్ట్ లో ప్రత్యేక పథకాలు**

**ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దూప దీప నైవేద్య అర్చకులు**

**ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి, జూన్ 10**

మంగళవారం నాడు ఎల్కతుర్తి మండలం ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కేంద్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆఫీస్ నందు ధూప దీప నైవేద్య అర్చకులకు సంక్షేమ పథకాలను అర్చక ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ లో పథకాలు ప్రవేశ పెట్టారు. అందులో దూప దీప నైవేద్య అర్చకులకు 20 సంవత్సరాలు పైన సర్వీస్ చేసి ఉంటే మరణాంతరం 4,00,000 లక్షల రూ,, 15 నుండి 20 సంవత్సరాలు మధ్య సర్వీస్ చేసి ఉంటే 3,00,000 రూ,,10 నుండి 15 సంవత్సరములు సర్వీస్ చేసి ఉంటే 2,00,000 లక్షల రూ,, పది సంవత్సరములు లోపల సర్వీస్ చేసి ఉంటే 1,00,000 లక్ష రూపాయల వరకు గ్రాంట్ క్రింద ఇవ్వబడును.అలాగే మెడికల్ రియంబర్స్మెంట్ గ్రాంట్ 2,00,000 లక్షల రూ,, వివాహాలకు గ్రాంట్ 1,01,116 రూ ,,ఉపనయనములకు 50,000 వేలు రూ,, ఇంటి నిర్మాణం కోసం గ్రాంట్ 50,000 రూ,, ఇల్లు మరమ్మత్తు కొరకు 30,000 రూ,, ఉన్నత చదువుల కొరకు 35,000 రూ,, విధులు నిర్వహించలేని వికలాంగులైన అర్చకుల కొరకు కనీసం 5 నుండి 10 సంవత్సరాల సేవ చేసి ఉంటే 1,00,000 లక్ష రూ,, 10 సంవత్సరముల పైన సర్వీస్ చేసిన వారికి 2,00,000 లక్షలు, రూపాయలు ప్రత్యేక గ్రాండ్ సౌకర్యము కల్పించడం జరిగినది.ఈ సంక్షేమ పథకములను అందించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం అలాగే వేద ఆశీర్వచనాలు అందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంనకు ధూప దీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య సంఘం అర్చకులు అర్చక జే ఎ సి సభ్యులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ముగింపు సభ

**డ్రగ్స్ నిర్మూలకై అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయాలి**

**హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి**

**ఎల్కతుర్తి, జూన్ 10**

డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ఎల్కతుర్తి మండల ముగింపు సమావేశములో కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జేఏసీ మరియు ఐకెపి మహిళా సంఘాలు ఏప్రిల్ 21వ తారీకు నుండి ఈరోజు వరకు ఆరు మండలాలలో కోసం ఎండాకాలాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామంలో ర్యాలీలు చేస్తూ మహిళలను , విద్యార్థులను ,యువకులను, రాజకీయ నాయకులను వివిధ ప్రజా సంఘాలను సమీకరించి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి 15 సంవత్సరాల వయసు మొదలుకొని 25 సంవత్సరాల వయసున్న విద్యార్థి యువకులు డ్రగ్స్ కు అలవాటై చదువుకు దూరంగా ఉండటం అనారోగ్యాలకు గురి కావడం వాటి తీవ్రత ఎక్కువ కావడం వల్ల అర్ధాంతరంగా చనిపోవడం మూలంగా ఎన్నో కలలు పెట్టుకున్న తల్లిదండ్రులు పిల్లలు లేని అనాధలుగా మిగిలిపోయి ఒంటరి వారు కావడం చాలా బాధాకరం ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిర్మూలన కోసం ఉక్కు పాదాన్ని మోపాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇవ్వడం మూలంగా పోలీస్ నార్కోటిక్ శాఖల వాళ్లు గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరాను అణిచివేయడంలో పట్ల



కృతులైనట్లు ఈ మధ్య దుబాయిలో జరిగిన 138 దేశాల సమ్మిట్ లో తెలంగాణ నార్కోటిక్ విభాగానికి మంచి గుర్తింపు రావడం తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పైన తీసుకున్న చర్యలకు నిదర్శనంగా భావించాలని పేర్కొన్నారు. ఒక ప్రభుత్వమే బాధ్యత తీసుకోవడం కాకుండా సమాజంలో ఉన్నటువంటి వివిధ వర్గాలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రధానంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరం కలిసి ఈ డ్రగ్స్ మహమ్మారిని మన రాష్ట్రంలో లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెఎసి కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ , బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పిసిసి సభ్యులు,,ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ , ఏపిఎం రవీందర్, వేముల జగదీష్, చుంచు ఐలయ్య,పెట్టెం కుమారస్వామి తాళ్లపల్లి జగన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ , తెలంగాణ అంబేత్కర్ సంఘం నాయకులు మేకల చేరాలు, సాతురి రాజమౌళి ,సాతురి చంద్రమౌళి, సీసీలు శ్రీనివాస్ ,రవీందర్ ,హైమావతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, సరోజన,మండల మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

# చర్లలో ఘనంగా సిపిఐ 20వ మహాసభ

- పేదల సమస్యలకు అండ ఎర్రజెండా నే
- ఆపరేషన్ కాగార్ ను ఆపండి - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి
- ఏజెన్సీలో పీస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి - సిపిఐ నేతలు భాగం హేమంతరావు, ఎస్కే సాబీర్ పాషా





**చర్ల, జూన్ 10**

సిపిఐ చర్ల మండల 20వ మహాసభ మంగళవారం చర్ల సంతపాకల ప్రదేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు నూప తిరుపతి ఎగురవేయగా మహాసభ అమరులకు నివాళులు అర్పించింది. అనంతరం భాగం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా వందేళ్ళగా నిరంతరాయంగా అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదాం అన్నారు. ప్రపంచం మొత్తం నేడు ఎర్రజెండ వైపు చూస్తుందని, అనేక దేశాలలో నేడు ఎర్రజెండా రెపరెపలాడుతోందని, రాబోయే రోజులన్నీ ఎర్రజెండా వే అని అన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్లే వచ్చిందని చెప్పారు. ఇంకా అనేక ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులు చదువుకునేందుకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులు మరమ్మతులు చేసి రైతాంగ రెండు పంటలకు సాగు నీరు అందించాలని, విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఆపరేషన్ కాగార్‌ను నిలిపివేయాలి**

ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో నరేంద్ర మోడీ, అమిత్ షా లు నరమేధాన్ని చేస్తున్నారని, మావోయిస్టులు లేకుండా చేస్తే అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను కారు చౌకగా దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టొచ్చని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. వెంటనే ఆపరేషన్ కంగారును నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్తో యుద్ధం ఏర్పడినప్పుడు పొరుగు శత్రుదేశంతో చర్చలు జరిపిన బిజెపి ప్రభుత్వం సొంత దేశంలో సిద్ధాంతాల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చిన నిలాఖరు నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారని, మావోయిస్టుల పేరిట ఆదివాసీలను హింసిస్తూ బిజెపి కాల్చి చంపుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

**పీసా చట్టాన్ని అమలు చేయాలి**

ఏజెన్సీ ప్రాంతంలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆదివాసీలకే దక్కాల్సిన ఇసుక ర్యాంపుల్లో వారినే రేసింగ్ కాంట్రాక్టర్లు కూలీలుగా మారుస్తున్నారని, గిరిజన సంఘాల మధ్య చిచ్చుపెట్టి కొందరు పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇసుక ర్యాంపుల పేరుతో ఇబ్బడి ముప్పడిగా వందల కోట్లు దండుకొందని, అలాంటి పరిస్థితులు ఈ ప్రభుత్వంలో రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగాఉండాలి**

అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష మాట్లాడుతూ స్థానిక సమస్యల ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని, గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లి జరగనున్న స్థానిక ఎన్నికల్లో సిపిఐ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పటినుండే ప్రణాళికలు రచించాలని అన్నారు. చట్టసభల్లో ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టులు ఉంటే ధైర్యంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయడానికి అవకాశం ఉంటుందని, నేడు అసెంబ్లీలో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. స్థానికు ఎన్నికలు వస్తున్నందున గ్రామాల్లోకి కొన్ని గుంట నక్కలు వస్తుంటాయని, ఆశలు చూపించి మనసులు మార్చి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోజుకో పార్టీ మారుస్తూ పూటకో కండవాని కప్పుకొని డబ్బుల కోసం కక్కుర్తి పడే అనేకమంది నాయకులు ఉన్నారని, కానీ నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నికార్స్ అయిన కమ్యూనిస్టులు కడదాకా ఎర్రజెండా తోనే ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టు కోవాలన్నారు.

**వలస ఆదివాసీలకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి**

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వలస ఆదివాసీల పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలు, పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందజేయాలని, ఏజెన్సీలో సాగు,తాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు అంశాలపై మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలోనూపా పోతయ్య, నూప తిరుపతిరావు, పాలంచ రామారావు,పాలెం సత్యనారాయణ,నానిపల్లి భద్రం,కనితి మంగమ్మ, ఉప్పులూరి నాగరాజు, గుంజి మాల్యాద్రి. పొడియం ఆదిలక్ష్మి, కాకర్ల అనసూయ, కోడిరెక్కల రాజారావు,ఆంద్రు, వామనరావు, చల్లా. లక్ష్మి నారాయణ, కోటి. ముత్యాల రావు, ఉప్పులూరి వెంకట నర్స మ్మ, కల్లూరి సీతారాములు, కట్టం నాగేశ్వరరావు, కట్టం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**చర్ల మండల సిపిఐ నూతన కమిటీ ఏకగ్రీవం**

చర్ల మండల సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, చర్ల లో జరిగిన సిపిఐ 20 మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటుచేసుకుంది. మండల కార్యదర్శి గా నూప పోతయ్య, సహాయ కార్యదర్శులుగా కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. అదే విధంగా 19 మందితో కార్యవర్గం, 55 మందితో మండల కమిటీ ఎంపికైంది.

# ప్రజా నాయకునికి దక్కిన గౌరవం

- పిసిసి జనరల్ సెక్రెటరీగా నల్లపు దుర్గాప్రసాద్ - ప్రజా సమస్యల పై పోరాడే అకుంఠిత దీక్షాపరుడు
- చర్ల మండల కాంగ్రెస్ సభ్యుల సంబరాలు - జిల్లా వ్యాప్తంగా ప్రశంసల వెల్లువ




**చర్ల, జూన్ 10**

మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి నాలుగున్నర దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ కార్యకర్తల ఆశీస్సులు, నాయకుల సహకారాలతో, తను నమ్ముకున్న ముఖ్య గురువు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో సోమవారం ఏఐసిసి విడుదల చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో జనరల్ సెక్రెటరీగా చర్ల మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్ ఎన్నిక కావడంతో మండలంలో, జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకొని, బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకొని, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ కు పూల బొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 1982లో రాజకీయ అరంగ్రేటం చేసిన తాము నాలుగున్నర దశాబ్దాల పాటు అనేకమంది పెద్దల సహకారాలతో వివిధ హోదాల్లో పార్టీ అభివృద్ధికి తమ శక్తి మేర కృషి చేశానని, దీనిలో పార్టీ కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. తమకు జనరల్ సెక్రెటరీ పదవి రావడానికి విశేష కృషి చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జనరల్ సెక్రెటరీ నియామకానికి దోహదపడ్డ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిసిసి అధ్యక్షులు పోదేం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రంకి ఉదయ ప్రభాకర్, బండారి రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, గుండె పూడి భాస్కరరావు, చీమలమర్రి మురళీకృష్ణ, విజయ్ నాయుడు, కారంపూడి సాల్మన్ రాజు, ఆవుల పుల్లారావు, తోటమల్ల వరప్రసాద్, రుంజ రాజా, మడకం పద్మజ, కట్ట అమ్మాజీ, గూడపాటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మిడిసిలేరులో బడిబాట కార్యక్రమం

**చర్ల, జూన్ 10**




చర్ల మండలంలో మంగళవారం చిన్న మిడిసిలేరులో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదువు తున్న పిల్లల తల్లితండ్రులును కలిసి మా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యను, గుణాత్మక విద్యను, అందిస్తూ, ఉచిత ప్రోత్సాహ కాలతో వారానికి మూడు కోడిగుడ్డు లతో పౌష్టికాహారం అందిస్తూ, మెరుగైన శిక్షణ తీసుకున్న వాలెంట్రైన్డు టీచర్స్ తో భోధన చేస్తున్నామని, కావున మా పాఠశాలలో పిల్లలను చేర్పించాలని డబ్బులు ఊరికే రావని, వృధాగా వేస్ట్ చేయక మా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే మీ పిల్లలను చేర్పించండి అనీ, ప్రచారం చేసారు .ఈ కార్యక్రమం లో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపా ధ్యాయులు, ఎస్ఎస్ఎస్ రవికుమార్,ఉపాధ్యాయిని ఉపాద్యాయులు సీహెచ్ చంద్రకళ, కే రజని, పీ వెంకటేశ్వర్లు, ఏఏపీసీ సభ్యులు, స్వీపర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ పేటలో బడిబాట కార్యక్రమం




**చర్ల, జూన్ 10**

చర్ల మండలంలో ప్రొఫిసర్ 'జయశంకర్ బడిబాట ' 5వ రోజు డోర్ టు డోర్ క్యాంపైన్ లో భాగంగా చర్ల మండలంలోని ఏం పీ పీ ఎస్ , రైస్ పేట కాలనీ లలో మంగళవారం బడిబాట కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల తల్లితండ్రులు ను కలిసి మా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యను, గుణాత్మక విద్య ను, అందిస్తూ, ఉచిత ప్రోత్సాహ కాలు తో, వారానికి మూడు కోడిగుడ్డు లతో పౌష్టికాహారం అందిస్తూ, మెరుగైన శిక్షణ తీసుకున్న అర్హత కలిగిన టీచర్స్ తో భోధన చేస్తున్నామని, కావున మా పాఠశాలలో పిల్లలను చేర్పించాలని డబ్బులు వృధాగా వేస్ట్ చేయక, మా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే మీ పిల్లలను చేర్పించండి అనీ, ప్రచారం చేసారు .ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, బి శ్రీనివాస్, ఉపాధ్యాయినిలు డి ధనలక్ష్మి,పీ అరుణ, కె స్వప్న, ఏ ఏ పీ సి సభ్యులు, స్వీపర్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనవాసీ పరిషత్ కి క్వింటాళ్ల బియ్యం వితరణ




**చర్ల, జూన్ 10**

ఆదివాసీ విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు చక్కటి క్రమ శిక్షణ అందచేస్తున్న చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు దాతల సహకారం నూతన విద్యా సంవత్సరంలో ఆరంభమైనది. గత విద్యా సంవత్సరంలో సైతం పేద విద్యార్థుల చదువులతో పాటు వారికి అనేక సదుపాయాల కల్పనలో అనేక మంది దాతలు ముందుకు వచ్చిన విషయం విదితమే. చర్లకు చెందిన బుక్ స్టాల్ యజమాని చిల్లంచర్ల విశ్వేశ్వరావు మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు, కుమార్తె కోటేశ్వరరావు, వెంకటసాయి, విజయలక్ష్మి వనవాసీ నిలయంకు రెండు క్వింటాల్ల బియ్యం వితరణగా అందజేసినారు. మంగళవారం వనవాసీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావుకు బియ్యం కొనుగోలుకు అవసరమైన రూ. 10 వేల నగదును కోటేశ్వరరావు అందచేసారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడారు. వనవాసీ విద్యార్థులకు ధన, వస్తు రూపేనా దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పేద ఆదివాసీ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్ కు బాటలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాతకు నిలయ కమిటి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటి ఉపాధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, కమిటి సభ్యుడు రాజేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సిరిసిల్ల రూరల్, జూన్ 10 :**

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, పిల్లలందరిని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కటుకం రమేష్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్లలో మంగళవారం తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, బోయన్న గారి నారాయణల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని పట్టణంలోని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరిని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెంబర్‌షిప్ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్‌రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మోతీలాల్, టీఆర్‌టీఎఫ్ నాయకులు పోతుగంటి రమేష్, మహేశుని లక్ష్మీనారాయణ, గోలీ రాధాకిషన్, ముత్తయ్యగారి నాగరాజు, జిల్లెల్ల శ్రీనివాస్‌గౌడ్, ఇప్పకాయల ప్రకాష్, రాజశేఖర్, దేవేందర్, పప్పుల శ్రీనివాస్, సామల రాములు, కుమారస్వామి, పులి ప్రవీన్‌కుమార్, కోల వినయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, కొమురయ్య, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్, శ్రీనివాస రావు, మామిడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అన్నది..ఓ అందమైన అబద్ధం!

గతంలో భారత్ వెలిగి పోతోతందంటూ బిజెపి నేతృత్వంలోని అటల్ ప్రధానిగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదరగొట్టింది. ఆ తరవాత ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలయ్యింది. తరవాత పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. భారత్ వెలిగిపోలేదు..దేశం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదు. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి.

సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.

# ఆర్థిక వ్యవస్థపై కార్పోరేట్ ప్రభావం

**• కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ • మాంద్యం నుంచి ఒడ్డున పడే చర్యలు శూన్యం**

**న్యూఢిల్లీ :** పాలకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు మొదలుకుని జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యో గాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5శాతం మేర నిరుద్యో గం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు.ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి.సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి.

# రాజీకాయాల్లో రాణించిన నటులు అరుదు!

సినీపరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి..అధికారం చేపట్టి, ప్రజల్లో ప్రభావం చూపిన వారు చాలా తక్కువ మందే ఉన్నారు. తమిళనాట ఎంజి రామచంద్రన్ ఇలా ప్రజల మనిషిగా నిలబడ్డారు. తరవాత జయలలిత కూడా అదేకోవలో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. చిత్రపరిశ్రమ నుంచే వచ్చిన కరుణానిధి కూడా తమిళనాట ప్రభావం చూపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు కూడా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తనకంటూ ఓ స్థానం ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చిరంజీవి కూడా ప్రజాప్రస్థానం పెట్టి తరవాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. ఇప్పుడాయన తమ్ముడు పవన్ కళ్యాణ్ కూడా జనసేనతో ఎపిలో దూసుకుపోతున్నారు. అయితే ప్రజల్లో విపరీతమైన ప్రభావం చూపగలిగిన వారు చాలా తక్కువమందే ఉన్నారు. ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావడ మనేది కొత్తేమీ కాదు. ఎందుకంటే సినిమాలకు, రాజకీయాలకు మధ్య అవినాభావ సంబంధం ఉంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక మంది నటులు రాజకీయరంగ ప్రవేశం చేసి, ప్రజాసేవ చేశారు. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వెండితెరను ఏలిన చాలామంది కథానాయకులు, తర్వాతి కాలంలో రాజకీయాల్లో నాయకు లుగా ఓ వెలుగు వెలిగారు. వారిలో కొందరు సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్తే, మరి కొందరు ఇతర పార్టీలలో చేరి రాణించారు. మన దేశంలో అత్యధికంగా తమిళనాడు రాజకీయాల్లోనే సినీ తారల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొత్త పార్టీ ప్రకటించ డంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. అన్నాదొరై, ఏంజీఆర్, జయలలిత, కరుణానిధి, నుంచి కమల్ హాసన్, విజయ్ వరకూ.. రాజకీయాల్లోకి వచ్చిన తమిళ నటులు కొందరే తమ ప్రభావం చూపారు. కంజీవరం నటరాజన్ అన్నాదురై.. స్వతంత్ర భారత దేశంలో కొన్ని తమిళ సినిమాల్లో హీరోగా నటించ డంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే రైటర్‌గా కూడా వర్క్





చేశారు. పెరియార్ ఇ.వి.రామస్వామికి అనుయాయిగా పేరున్న ఆయన, ద్రవిడ కళగం పార్టీలో ఉన్నత స్థానానికి ఎదిగారు. ప్రత్యేక ద్రవిడ రాష్ట్ర ఉద్యమానికి, రాజకీయాలకు సినిమాలని వాడుకున్నారు. అయితే పెరియార్‌తో తలెత్తిన అభిప్రాయాభేదాల కారణంగా బయటకి వచ్చి, 1949లో 'ద్రవిడ మున్నేట్ర కళగం' (డిఎంకె) పార్టీని స్థాపించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా అన్నాదొరై చరిత్రకెక్కారు. నడిగర్ తిలకం' శివాజీ గణేశన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. డీఎంకే పార్టీలో చేరిన శివాజీ.. అప్పట్లో తిరుపతి ఆలయాన్ని సందర్శించడంపై విమర్శలు రావడంతో బయటకు వచ్చి, తమిళ నేషనల్ పార్టీలో చేరారు. ఇందిరాగాంధీ హయాంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా చేశారు. 1988-1989 కాలంలో సొంతంగా తమిళగ మున్నేట్ర మున్నాని అనే రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళ సినీ రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తి మరుదూర్ గోపాలన్ రామచంద్రన్. 1953 వరకు కాంగ్రెస్‌లో ఉన్న ఎంజీఆర్, అన్నాదొరై స్ఫూర్తితో డీఎంకేలో చేరారు. అయితే కరుణానిధి డీఎంకే నాయకత్వ బాధ్యతలు చేపట్టి సీఎం అయిన తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎంజీఆర్‌ను బహిష్కరించారు. ఆ తర్వాత అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం ఎఐడిఎంకె పార్టీని స్థాపించారు. 1977 - 1987 మధ్య కాలంలో రెండుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా చేసి, మరణించే వరకు ఆ పదవిలో ఉన్నారు. మరణానంతరం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఎంజీఆర్ సతీమణి జానకి రామచంద్రన్ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఎంజిఆర్ మరణం తరవాత సిఎం అయ్యారు. తరవాత ఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పురట్చి తలైవి జయలలిత తమిళ రాజకీయాల్లో పెను సంచలనమనే చెప్పాలి. అన్నాడీఎంకే కు ఏకైక నాయకురాలిగా ఎదిగారు. 1991 - 2016 మధ్య కాలంలో జయలలిత ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొన్నేళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన కెప్టెన్ విజయ్ కాంత్, 2005లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం అనే పార్టీని స్థాపించారు. 2011 నుంచి 2016 వరకు ప్రతిపక్ష నేతగా కూడా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు కానీ, తన పార్టీని అధికారం లోకి తీసుకురాలేకపోయారు. విజయకాంత్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. సీనియర్ నటుడు శరత్ కుమార్ సైతం రాజకీయాల్లో ప్రవేశించారు. 2007లో తమిళనాడులో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి అనే సొంత పార్టీని స్థాపించాడు. రాజకీయవేత్త కె. కామరాజ్ విలువలను పాటిస్తామని ప్రకటించుకున్నాడు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టారు. గత కొన్ని దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న విశ్వ నటుడు కమల్ హాసన్.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నించి విఫలం అయ్యారు. సీనియర్ నటి ఖుష్బు గత 14 ఏళ్లుగా తమిళనాడు రాజకీయాల్లో ఉన్నారు. 2010లో డీఎంకేలో పార్టీలో చేరి, నాలుగేళ్లలోనే కాంగ్రెస్‌లోకి వచ్చి చేరారు. ఆ తర్వాత 2020లో బీజేపీలో చేరి, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. మరో సీనియర్ నటి గౌతమి సైతం పాలిటిక్స్ లోకి వచ్చారు. 1997 నుంచి భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు. దివంగత కరుణానిధి మనవడు, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లో ఉన్నారు. గత ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసి డీఎంకే పార్టీ భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఎంఎల్‌ఏగా గెలిచి తమిళనాడు శాసనసనలో అడుగుపెట్టారు. కోలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన దళపతి విజయ్ కూడా ఇప్పుడు పాలిటిక్స్ లో ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా ప్రచారంలో ఉన్న వార్తలను నిజం చేస్తూ, ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కళగం' అనే పేరుతో సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. ఇకపోతే రాధా రవి, సీమాన్, టి. రాజేందర్, తంబి రామస్వామి, కరుణాస్, ఎంఆర్ కృష్ణన్ వంటి పలువురు సినీ ప్రముఖులు కూడా రాజకీయాలలో ఉన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా పాలిటిక్స్ లోకి రావాలని భావించారు. అయితే తన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చివరి నిమిషంలో తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.

## మామిడి రైతులు సలహాలు తీసుకోవాలి

**సంగారెడ్డి :** మామిడి సాగు చేసిన, సాగుచేసే రైతులు ఉద్యానశాఖ అధికారులు ఇచ్చే సూచనలుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మంచుతో పూత దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తుగా సంరక్షణ చర్యలు చేపడితే దిగుబడి [illegible]ంగా ఉంటుందని తెలిపారు [illegible]బీ పంట[illegible] ప్రీమియం చెల్లించడంలో జిల్లా అన్నదాతలు పెద్దగా స్పందించడం లేదు. ఇప్పటి వరకు ముందుకు వచ్చిన రైతుల సంఖ్య తక్కువగా ఉంది. గతంతో పోలిస్తే రుణాలు తీసుకోని రైతులు ఆసక్తి కనపర చలేదు. దేశ వ్యాప్తంగా కూడా రబీ పంటలు సాగు చేసి రుణాలు తీసుకోని రైతులు ప్రీమియం చెల్లించేందుకు ముందుకు రాని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. రబీ కాలంలో జిల్లా వ్యాప్తంగా బోరు బావులు, బావులు, కాలువల కింద ప్రధానంగా వేరుసెనగ, వరి, మినుము, నువ్వులు, పొద్దు తిరుగుడు, పసుపు, వర్షాధారం కింద జొన్న, తదితర పంటలతో పాటు ప్రధానంగా పేరుకు రబీ అయినా [illegible] వర్షాధారం కింద అన్ని పంటల కంటే ఎక్కువగా శనగ సాగు చేశారు.



# ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు

**ఇడి విచారణలపై విపక్ష నేతల ఆందోళన**

**న్యూఢిల్లీ :** రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు ఏడు గంటలకు పైగా ప్రశ్నించి, అరెస్ట్ చేయడం బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవడం దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి వీరిని లక్ష్యంగా చేసుకుంది. బీహార్లో మహాకూటమి ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగి బిజెపి పంచన చేరిన మరుసటి రోజే ఇడి విచారణ ప్రక్రియ ప్రారంభం కావడం గమనార్హం. సిబిఐ నమోదు చేసిన కేసు ఆధారంగా తేజస్వీ తండ్రి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కూడా ఇటీవలే ఇడి నోటీసులు జారీ చేసింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి లాలూ సాగిస్తున్న పోరాటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఎ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు ఇడి దాడులను అడ్డుకోవడంతో పాటు, ఆ సంస్థ సిబ్బందిపై కేసులు నమోదు చేశాయి. తాజాగా జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఇడి అధికారులు తన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారంటూ కేసు దాఖలు చేశారు. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దీనిపై ఉమ్మడిగా పోరాడాల్సి ఉందని సిపిఎం నేత సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు.

# జనం కోసం పనిచేసే వారికే జనబలం!

జనగళం మేమే..జనబలం మేమే. గులాబీదళం..పార్లమెంటులో ఉండాల్సిందే.. ఓటమి తరవాత ఇప్పుడు గులాబీ దళానికి ప్రజలు గుర్తుకు వస్తున్నారు. ప్రజలకు మేమే అండ అని చాటుకోవాలని తపన పడుతు న్నారు. అయినా అహంకారం వీడినట్లుగా కానరావడం లేదు. తమ తప్పుల వల్లనే ఓటమి చెందామని యువరాజావారు భావించడం లేదు. చేసిన తప్పులపై సమీక్ష చేసుకుని ఉంటే బాగుండేది. కానీ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంపై అప్పుడే నిందలు వేసే పనిలోపడ్డారు. నిలదీసే చర్యలకు పూనుకుంటున్నారు. మేడిగడ్డ అక్రమాలపై చీమకుట్టినట్లు లేదు. విద్యుత్ అప్పులపైనా నిజాలు చెప్పడం లేదు. అప్పుల చిట్టా విప్పితే ఆస్తులు సంపాదించి పెట్టామని గొప్పలు చెబుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేకనానా తిప్పలు పెట్టారు. 20 ఏళ్లనాటి జర్నలిస్టుల భూ సమస్యను పరిష్కరించలేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా ఖాతరు చేయలేదు. రైతుబంధు లాంటి పథకాలతో వేలకోట్లు దుర్వినియోగం చేశారు. దళితబంధులోనూ అదే జరిగింది. వీటిపై విచారణ జరపాలన్న డిమాండ్‌ను సిఎం రేవంత్ రెడ్డి పట్టించుకుంటారా లేదా అన్నది చూడాలి. ఇకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయించాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేతల తీరు కెసిఆర్‌ను రక్షించే ఎత్తుగడ తప్ప మరోటి కాదు. సిబిఐకి అప్పగిస్తే.. ఏం జరుగుతుందో తెలియంది కాదు. అందువల్ల పదేళ్ల పాపాలపై రాష్ట్రంలోనే విచారణ జరగాలి. ఇన్ని పాపాలు చేసి..ఓడిపోయాక కూడా ఆత్మపరిశీలన చేసుకోకుండా అహంకారం ప్రదర్శించే నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. అలాగే ఇలాంటి వారు మన నాయకులని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. సమీక్షల పేరుతో ఇప్పుడు పార్లమెంటులో అడుగు పెట్టడం ఎలా అని ఆలోచన చేస్తున్నారు. ఆధునిక రాజకీయాల్లో రాటుదేలడమన్నది అంత సులువు కాదు..ప్రజల ఆదరణ పొందడం అన్నదీ మరీ అంత సులవూ కాదు...ప్రజల నాడి తెలుసుకోవాలి. ప్రజల్లో ఆదరణ పొందాలి. ఓట్ల కోసం కాదు..జనం కోసం ఆరాటపడే తపన అన్నది ఎంతమందిలో ఉంటుంది. ప్రజలంతా పార్టీలకు అతీతంగా తమ నాయకు డు ఫలానా అని చెప్పగలిగిన వారు ఎంతమంది ఉంటారు..? అలా ప్రజల గుండెల్లో గూడుకుట్టు కుంటే అంతకుమించిన అదృష్టం ఉంటుందా..? అలా ఎంతమంది చేస్తారు..ఎంతమంది జనం నాడి పడతారు... ఎంతమంది జనం గుండెచప్పుడు అవుతారు...అలా జనం గెండెచప్పుడుగా మారుతారు. ఇవీన్నీ ఉన్నాయని నమ్మి తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా కెసిఆర్‌ను తమ నాయకుడిగా గుర్తించి తలపైకి ఎత్తుకున్నారు. తెలంగాణ యావత్ సమాజం కూడా కెసిఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా రెండుసార్లు అధికారం కట్టబెట్టారు. కానీ జరిగిందేమిటి..?ప్రజలతో నాకు పనిలేదన్నారు. సిఎంను కలవాల్సిన అవసరం ప్రజలకు ఏమిటని ప్రశ్నించారు. నేనే తెలంగాణ తెచ్చానని తలపొగరు ప్రదర్శించారు. నిస్వార్థ రాజకీయాలను ఔపోసన పట్టే వారు ఎంతమంది...? ప్రజలతో ఓట్లు వేయించుకుని..వారిని దూరం పెట్టి..ఎన్నికల ముందు వంగివంగి సలామ్ కొట్టే ఈ రోజుల్లో అరుదైన నేతలూ ఉన్నారు. అలాంటి వారిలో ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ ముందుంటారు. జనం గుండె చప్పుడుగా మారుతున్నారు. వారి కాలుకు ముల్లు గుచ్చుకుంటే తీయలేకపోవచ్చు..కానీ వారికి నేనున్నాననే ధైర్యం..భరోసా ఇవ్వగలిగే నాయకుల్లో తప్పకుండా ఉండేవారు అరుదుగా కనిపిస్తారు. అలాంటి వారిలో చప్పున చెప్పుకునే నేత నవీన్ పట్నాయక్. అంతెందుకు మనదగ్గర ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కూడా అలాంటి వారి కోవలోకే వస్తారు. కానీ ధరణిలో ఆయన భూమి కూడా ఆగమయ్యిందని తెలిసాక...కెసిఆర్ హయాంలో జరిగిన అకృత్యాలు తలచుకుంటేనే బాధేస్తోంది. ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం 11-6-2025





## బ్యాక్‌లెస్ ఫొటోలతో 'శ్రీలీల'

శ్రీలీల ఈపేరు తెలుగు నాట తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది సమయంలోనే తిరుగులేని గుర్తింపు దక్కించుకుని దక్షిణాదిన అప్రతిహాతంగా దూసుకు పోతోంది. ఇప్పటికే చేతిలో అర డజన్‌కు పైగా సినిమాలతో కెరీర్‌లో హై రేంజ్‌లో దూసుకెళుతుంది. తాజాగా బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టిన ఈ ముద్దుగమ్మ అక్కడ రెండు చిత్రాలు సైతం చేస్తుంది. అయితే సినిమాల పరంగా ఎంత బిజీగా ఉన్నా పర్సనల్ లైఫ్ మాత్రం మిస్సవకుండా చూసుకుంటోంది. ఇప్పటికే డాక్టర్ పూర్తి చేసిన శ్రీలీల సమయం దొరికితే ప్రైవేటు ఫొటో షూట్లు సైతం చేస్తూ తన అభిమానులను అలరిస్తోంది. ఫ్రీ టైంలో తను దత్త తీసుకున్న పిల్లలతో కాలక్షేపం చేస్తూ వారి ఆలనా పాలనా చూసుకుంటుంది. తాజాగా చీరకట్టులో బ్యాక్‌లెస్‌గా పోజులిస్తూ కుర్రకారును గిలిగింతలు పెట్టింది. ఇప్పుడీ ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చేస్తున్నాయి. వాటిని చూసిన వారంతా అమ్మడిలో ఈ టాలెంట్ కూడా ఉందా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మీరూ ఓ లుక్కేయండి మరి.

### సినిమాకు రూ.18కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిన

# లేడి సూపర్‌స్టార్..!



నయనతార గురించి పెద్దగా పరిచయం అవసరం లేదు. తనదైన సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే దక్షిణాదిలో లేడి సూపర్‌స్టార్‌గా పేరును సాధించింది. రెండు దశాబ్దాలుగా సినిమాలు చేస్తూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ హవా కొనసాగిస్తుంది. తాజాగా వార్తల్లో నిలిచింది. మెగాస్టార్ సినిమాలో జతకట్టనున్నది. ఈ ప్రతిష్టాత్మక మూవీకి రూ. 18కోట్లు డిమాండ్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్‌లో వార్త తెగ చెక్కర్లు కొడుతున్నది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ 'టెస్ట్'లో నయన్ కనిపించింది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని ఇద్దరు కవలలతో సరదాగా గడుపుతూ.. మరో వైపు వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నది. తొలిసారిగా బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్‌తో 'జవాన్' మూవీలో నటించగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీకి రూ. 12కోట్ల పారితోషకం అందుకున్నట్లు టాక్. అయితే, ఈ మూవీతో తన మార్కెట్‌ని దృష్టిలో పెంచుకొని రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసినట్లు టాక్. మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ భారీ బడ్జెట్ చిత్రం తెరకెక్కనున్నది. ఈ మూవీలో హీరోయిన్‌గా నయన్‌ను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించారు. ఈ క్రమంలో లేడి సూపర్‌స్టార్‌ను సంప్రదించగా.. మూవీకి రూ. 18కోట్లు డిమాండ్ చేసినట్లు టాక్. ప్రస్తుతం నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.నయన్ డిమాండ్‌కు నిర్మాతలు తలొగ్గితే.. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషకం అందుకున్న నటిగా నయన్ నిలువనున్నది. చిరంజీవి సరసన ఇప్పటికే నయన్ సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ సినిమాల్లో నటించిన విషయం తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్‌లో మూడో చిత్రం వస్తుందా? లేదా? అనేది త్వరలోనే తేలనున్నది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం నయన్ ఏడు సినిమాల్లో నటిస్తున్నది. టాక్సిక్, మన్నగట్టి సిన్స్ 1960, డియర్ స్టూడెంట్, ఎంఎంఎంఎన్, అమ్మోరు తల్లి-2, హాయ్, రక్కాయి మూవీల్లో నటిస్తున్నది.


## ఆ కళ్లేంట్రా బాబు.. చూపుతోనే చంపేలా ఉంది!



గత సంవత్సరం రవితేజ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తెలుగు ఆడియెన్స్‌కు బాగా చేరువైంది మరాఠి బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే ఆ సినిమా భారీ డిజాస్టర్ అయినా అమ్మడు మాత్రం ఓవర్‌నైట్ స్టార్ అయింది. దాంతో ఒక్కసారిగా అవకాశాలు వెల్లువలా తలుపుతట్టి ముద్దుగుమ్మకు క్షణం తీరిక లేకుండా కెరీర్ బిజీగా మారింది. ఇప్పటి వరకు చేసింది ఒక్క సినిమానే అయినా కుర్రకారు కలలరాణిగా అవతరించింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో చేసిన కింగ్డమ్ చిత్రం విడుదలకు రెడీ అవగా, రామ్, దుల్కర్ సల్మాన్ కాంత సినిమాలతో బిజీగా ఉంది. మరో రెండు చిత్రాలు లైన్‌లో ఉన్నాయి కూడా. అయితే మంగళవారం మే6న భాగ్య శ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయా చిత్రాల మేకర్స్ భాగ్యశ్రీ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలు చూసిన వారంతా అందానికే వన్నె తెచ్చేలా.. అందానికే అసూయ వచ్చేలా భాగ్యశ్రీ భోర్సే ఉందంటూ కామెంట్లు చేస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## రస 'రమ్యం'.. నవ పారిజాతం నయనానందకరం

ప్రస్తుతం సోషల్ మీడియా యూజర్స్‌కు ఎక్కువగా పరిచయం చేయాల్సిన అవసరం లేని నటి రమ్య పసుపులేటి గత ఐదారేండ్లుగా షార్ట్‌ఫిలింస్, చిన్న సినిమాలు చేస్తూ వచ్చిన అశించినంత గుర్తింపునకు నోచుకోలేక పోయింది. గతేడాది వచ్చిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాతో తన బబ్లీ లుక్స్, గ్లామర్‌తో ఒక్కసారిగా హాట్ టాపిక్ అయింది. ఆ తర్వాత ఇప్పటివరకు చెప్పుకోతగ్గ ఏ పెద్ద సినిమాల్లో నటించకున్నా, రావాల్సినంత బ్రేక్ రాకున్నా ఎప్పుడూ వార్తల్లో ఉంటూనే వస్తోంది. సోషల్ మీడియాలో యమా యాక్టివ్‌గా ఉండే రమ్యకు ఫాలోవర్స్ సంఖ్య గట్టిగానే ఉంది. అందుకు తగ్గట్టుగా నిత్యం తన వెకేషన్ ఫొటోలు షేర్ చేస్తూ కుర్రకారును ముఖ్యంగా ఫాలోవర్స్‌ను మస్త్ గ్లామర్ ట్రీట్ ఇస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి వెకేషన్‌కు వెళ్లిన ఈ అచ్చ తెలుగు అందం రమ్య పసుపులేటి అక్కడ వివిధ భంగిమల్లో ఫొటోలు దిగుతూ నెట్టింట రచ్చ లేపుతోంది. గతంలో విజిట్ చేసిన బీచ్‌లలో మళ్లీ తిరుగుతూ అప్పటిలానే బికినీ వేర్‌లో సందడి చేసింది. ఇప్పుడు ఈ చిత్రమాలికలు నెట్టింట కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. మీరు ఇప్పటి వరకు చూడకుంటే ఇప్పుడే చూసేయండి మరి. ఇదిలాఉంటే ఇప్పుడిప్పుడే అవకాశాల కోసం కష్టపడుతున్న ఈ తేలేత సోయగం రమ్య పసుపులేటి ఇటీవలే మెగాస్టార్ చిరంజీవి హీరోగా వస్తున్న విశ్వంభర సినిమాలో చెల్లి పాత్రకు సెలక్ట్ అయి అందరినీ అశ్చర్య పరిచింది.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656